కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, నకిలీ పుట్టిన తేదీతో ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగుతున్న ఒక ఘనుడి వ్యవహారం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వయోజన విద్య శాఖలో జరుగుతున్న బాగోతం వెనుక ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 24, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు





# భలే భలే విచారణ



## సర్టిఫికేట్ తేలేదు..?

## విచారణ ముందుకు సాగేనా..!

## కాలయాపన వ్యూహమా..!

## అసలు డేట్ స్కూల్లో.. నకిలీ డేట్ ఫైల్లో..!

2 లో

**అసలేం జరిగింది...?**

వయోజన విద్య శాఖలో పనిచేస్తున్న సదరు ఉద్యోగి,తన పదవ తరగతి సర్టిఫికెట్‌లోని పుట్టిన తేదీని మార్చి, నకిలీ పత్రాలతో ఇన్నాళ్లు ఉద్యోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నెలాఖరున (ఫిబ్రవరి 28) ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది.సరిగ్గా ఇదే సమయంలో ఓ ఫిర్యాదుదారుడు అన్ని ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు రంగు బయటపడింది.

## పల్లెల్లో చైతన్యం..

# మద్యపాన నిషేధం

మద్యం విక్రయించద్దంటూ పాలకవర్గాల తీర్మానాలు

పక్కాగా అమలు చేస్తున్న ప్రజలు

మూడు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేత

మద్యం విక్రయిస్తే రూ. 50 వేల జరిమానా

నిషేధం వైపు ముందుకొస్తున్న మరిన్ని గ్రామాలు




కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మద్యం విక్రయాలు పల్లెల్లో చేపట్టొద్దంటూ మహిళలు ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, మద్యం షాపులపై దాడులు చేసిన సంఘటనలను చూసాం. పల్లెల్లో మద్యం షాపు లతో తమ కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందని మహిళలు ఉద్యమాలు చేసిన ఘటనలు ప్రస్తుతం కనిపించకపోయినా, కొత్త గ్రామపం చాయతీ పాలకవర్గాలు పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుండి మద్యపానంపై సంపూర్ణ నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం స్వాగతించాల్సిన అంశం. ఈ పాలకవర్గాల్లో అధికంగా విద్యావంతులు ఉండడంతోనే పల్లెల్లో బెల్ట్ షాపులు మూసివేత, మద్యపాన నిషేధం పక్కాగా అమలుకు అడుగులు పడుతున్నాయి.

## భక్తులకు ఎలాంటి

# అసౌకర్యాలు కలగవద్దు

పుష్కరఘాట్లలో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలి

మౌలిక వసతులు మంచినీటి సౌకర్యం కల్పించాలి

భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి

2 లో

2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ సమీక్ష సమావేశం

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విభాగాల సమన్వయంపై దిశానిర్దేశం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈకాన్ఫరెన్స్‌లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు.



2 లో

## ఇంటర్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

16 కేంద్రాల్లో పరీక్షలు

హాజరుకానున్న 8,106 మంది

సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

సిరిసిల్ల బ్యూరో , ప్రభాతవార్త ఈ నెల 25 బుధవారం నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరు కోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**16 కేంద్రాల్లో పరీక్షలు హాజరుకానున్న 8,106 మంది**

**సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం**

**సిరిసిల్ల బ్యూరో , ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఈ నెల 25 బుధవారం నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. నిర్ణీత సమయం 09.00 గంటల తరువాత ఐదు నిముషాల లోపు చేరుకోవాలి.

### ఉదయం 9 గంటల నుంచి..

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయిశ్రీ జూనియర్ కాలేజీ సిరిసిల్ల, టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ బద్దెనపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. మూడు సెట్ల ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లకు చేర వేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 8333916289 అందుబాటులో ఉంటుంది.



### 144 సెక్షన్ అమలు..

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు టీజీబీ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు.

### పర్యవేక్షణకు బృందాలు..

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. 350 నుంచి 400 మంది ఇన్విజిలెటర్లను నియమించారు.

### పరీక్షలు రాయాలి గరిమ అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్

పరీక్షలు రాసే విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే అనుమతిస్తారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ఒత్తిడిలోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగవద్దు

**పూర్తిస్థాయిలో స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలి**

**మౌళిక వసతులు మంచినీటి సౌకర్యం కల్పించాలి**

**భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి**

**2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ సమీక్ష సమావేశం**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విభాగాల సమన్వయంపై దిశానిర్దేశం.**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాబోయే గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు.వి ఐ పి ఘాట్లు, పుష్కర ఘాట్‌ల అభివృద్ధి, తాత్కాలిక స్నాన ఘాట్‌ల ఏర్పాటు, భద్రతా చర్యలు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై జిల్లా వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు గోదావరి తీరం వద్దకు చేరుకునే అవకాశం ఉన్నందున, ముందస్తు అంచనాలపై ఆధారపడి మౌలిక వసతులను బలోపేతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. దేవాలయాల వద్ద దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, ప్రత్యేక పూజల సమన్వయం వంటి అంశాలను కూడా సమగ్రంగా ప్రణాళికలో చేర్చాలని ఆదేశించారు.ప్రచార కార్యక్రమాల ద్వారా భక్తులకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండేలా నోడల్ అధికారులను నియమించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్లాస్టిక్ నిషేధం, ఘాట్‌ల వద్ద పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాల్లో గోదావరి పుష్కరాలకు చేపట్టిన ప్రాథమిక ఏర్పాట్ల వివరాలను ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను వెల్లడించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్నిరకాల కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో చైతన్యం..
# మద్యపాన నిషేధం

**మద్యం విక్రయించద్దంటూ పాలకవర్గాల తీర్మానాలు**

**పక్కాగా అమలు చేస్తున్న ప్రజలు**

**మూడు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేత**

**మద్యం విక్రయిస్తే రూ. 50 వేల జరిమానా**

**నిషేధం వైపు ముందుకొస్తున్న మరిన్ని గ్రామాలు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మద్యం విక్రయాలు పల్లెల్లో చేపట్టొద్దంటూ మహిళలు ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, మద్యం షాపులపై దాడులు చేసిన సంఘటనలను చూసాం. పల్లెల్లో మద్యం షాపులతో తమ కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందని మహిళలు ఉద్యమాలు చేసిన ఘటనలు ప్రస్తుతం కనిపించకపోయినా, కొత్త గ్రామపంచాయతీ పాలకవర్గాలు పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుండి మద్యపానంపై సంపూర్ణ నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం స్వాగతించాల్సిన అంశం. ఈ పాలకవర్గాల్లో అధికంగా విద్యావంతులు ఉండడంతోనే పల్లెల్లో బెల్ట్ షాపులు మూసివేత, మద్యపాన నిషేధం పక్కాగా అమలుకు అడుగులు పడుతున్నాయి. మండలంలో 28 గ్రామపంచాయతీలుండగా, అందులో మూడు గ్రామ పంచాయతీలు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పాటిస్తున్నాయి. మొదట మల్కపేట గ్రామపంచాయతీ మద్యపాన నిషేధాన్ని తీర్మానం చేస్తూ పాలకవర్గం అమలుకు ముందడుగు వేసింది. అదే బాటలో గిరిజన తండా అయినా గోవిందరావుపేట కూడా తండాలో ఎలాంటి మద్యం విక్రయించరాదంటూ తీర్మానం చేసింది. తండాలో ఎవరైనా మద్యం విక్రయిస్తే రూ. 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, పట్టించిన వారికి తగిన నజరానా అందజేస్తామని పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. వాటి బాటలోనే మేజర్ గ్రామపంచాయతీ అయినా నిజామాబాదులో మద్యపాన నిషేధం ఈనెల 25 నుంచి అమల్లో ఉంటుందని పంచాయతీ సభ్యులు తీర్మానం చేశారు. మద్యం విక్రయించిన వారికి రూ.25 వేలు జరిమానా, పట్టించిన వారికి రూ.25 వేలు నగరాలు ఇస్తామని ప్రకటించింది. ఇలా పగ్గాలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే మద్యపాన నిషేధం విధించడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వీటి బాటలో మరిన్ని గ్రామాలు వచ్చేందుకు స్థానికంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. పల్లెల్లో బెల్ట్ షాప్ నిర్వాహకులు ఎంఆర్పి ధరలకంటే అధికంగా మద్యం విక్రయించి, మందుబాబుల జేబులకు చిల్లులు వేస్తున్నారని, గ్రహించిన పాలకవర్గాలు ఈ చర్యలకు పూనుకున్నాయి. గతంలో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుండగా, వాటిని కట్టడి చేయాల్సిన అధికారులే కొమ్ముకాశారు. ప్రస్తుతం పల్లెల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపడుతుండగా, వాటిని నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన, తాము ఈ చర్యలకు పాల్పడి నట్లు పాలక వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా ఈ మూడు గ్రామాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలవుతుండడంతో మిగతా గ్రామాలు సైతం ఆదర్శంగా తీసుకొని బెల్ట్ షాపులను మూసివేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




# భలే భలే విచారణ


GOVERNMENT OF TELANGANA

**సర్టిఫికేట్ తేలేదు..?**

**విచారణ ముందుకు సాగేనా..!**

**కాలయాపన వ్యూహమా..!**

**అసలు డేట్ స్కూల్లో.. నకిలీ డేట్ ఫైల్లో..!**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, నకిలీ పుట్టిన తేదీతో ఎనిమిదేళ్ల పాటు అదనంగా సర్వీసులో కొనసాగుతున్న ఒక ఘనుడి వ్యవహారం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వయోజన విద్య శాఖలో జరుగుతున్న బాగోతం వెనుక ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అసలేం జరిగింది...?

వయోజన విద్య శాఖలో పనిచేస్తున్న సదరు ఉద్యోగి,తన పదవ తరగతి సర్టిఫికెట్‌లోని పుట్టిన తేదీని మార్చి, నకిలీ పత్రాలతో ఇన్నాళ్లూ ఉద్యోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నెలాఖరున (ఫిబ్రవరి 28) ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది.సరిగ్గా ఇదే సమయంలో ఓ ఫిర్యాదుదారుడు అన్ని ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు రంగు బయటపడింది.

### తెలియదు,గుర్తులేదు,మరిచిపోయా:

విచారణకు హాజరు కావాలని ముందస్తు సమాచారం ఇచ్చి, సర్టిఫికేట్ కూడా తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఆదేశించినప్పటికీ,అక్కడ అవేమి కనిపించకపోవడంతో సదరు ఉద్యోగి ప్రవర్తన, విచారణ అధికారులను విస్మయానికి గురిచేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఏ విచారణకైనా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావడం తప్పనిసరి.

కానీ, ఆ ఉద్యోగి సంబంధిత సర్టిఫికెట్లను కూడా వెంట తీసుకురాలేదనే, విషయాన్ని ఆ శాఖ అధికారులే చర్చించుకోవడం గమనార్హం.. పైగా సర్టిఫికెట్లు సమర్పించేందుకు మరికొంత సమయం కావాలని కోరడం, అధికారుల నుంచి అందుకు సానుకూల స్పందన రావడం వెనుక ఏదో లోపాయికారీ ఒప్పందం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా చూస్తుంటే తెలియదు, గుర్తులేదు,మరిచిపోయా అనే విషయం గుర్తుకు రాక మానదు.

### బేరసారాల పర్వం:

రిటైర్మెంట్ వరకు విచారణ పేరుతో కాలయాపన గడువు పొడిగిస్తే,ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోకుండా మేనేజ్ చేసేందుకు తెర వెనుక ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

### స్కూల్ రికార్డులే సాక్ష్యం...!

సదరు ఉద్యోగి తీరుపై అనుమానం వచ్చిన విచారణ అధికారి నేరుగా ఆయన చదువుకున్న కోరుట్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టినట్లు సమాచారం.. అక్కడ వారికి లభించిన ఆధారాలు దిగ్భ్రాంతిని కలిగించినట్లు తెలుస్తోంది.పాఠశాల రికార్డుల్లో ఉన్న అసలు పుట్టిన తేదీకి, ఉద్యోగి క్లెయిమ్ చేస్తున్న నకిలీ పుట్టిన తేదీకి భారీ తేడా ఉన్నట్లు తేలిందనే విషయం బయటకు వినిపిస్తుంది.

### ప్రభుత్వ ఖజానాకు గండి:

నకిలీ పుట్టిన తేదీతో ఎనిమిదేళ్ల పాటు అక్రమంగా జీతభత్యాలు పొంది, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయ్యిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మరి చర్యలపై ఇప్పటి వరకు అధికారులు దృష్టి సారించకపోవడం వెనుక కారణమేమై ఉంటుందా, అనేటువంటి విమర్శలు లేకపోలేదు..

### ఆధారం దొరికినా చర్యలేవి..?

స్కూల్ రికార్డుల ద్వారా తప్పు జరిగిందని తేలిన తర్వాత కూడా ఆ ఉద్యోగిపై వేటు వేయకుండా అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారు అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి..ఈ విషయంపై సంబంధిత అధికారుల వివరణ కోరేందుకు వార్త ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించడం లేదు.. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్ట కూడదని నిబంధనలు చెబుతున్నా, జిల్లాలో ఈ వ్యవహారం మాత్రం ముడుపుల్ల దిశగా వెళ్తున్నట్లు ఫిర్యాదుదారులు ఆందోళన చెందుతున్నారు. మరి ఈ నెల 28 పదవీ విరమణ లోపు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా..లేక ఆ ఉద్యోగిని గౌరవప్రదంగా పంపించి వేస్తారా..అన్నది వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎంతో గుర్తింపు

మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగాలి

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

ముగిసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రతి సభ్యురాలు ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో మహిళా కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం ను జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబ గారి సూచనల మేరకు, రాష్ట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు నిర్వహించగా ఈ సమావేశం కు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యురాలు అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కూడా మహిళా సంక్షేమము, సాధికారత, స్వాలాంబన దిశగా అడుగులు వేస్తుందని ప్రతి మహిళా సోదరిమణి గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఒక ఇంటిని చక్కదిద్దేది ఇల్లాలు కాబట్టి, ఆ ఇల్లాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు, ఆమెకు భరోసా అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సిలిండర్ గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరున పంపిణి చేస్తుండన్నారు. మహిళా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళా అభ్యున్నతి, సంక్షేమం సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నందున ప్రజా ప్రభుత్వం ను ప్రజలు ఆశీర్వదించి అండగా నిలవాలని విజయలక్ష్మి కోరారు. ఈ సమావేశం లో రాష్ట మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శోభరాణి , జిల్లా వైస్ ప్రెసిడెంట్ అల్లాల సరిత, మండల్ ప్రెసిడెంట్స్ మంజుల, విజయలక్ష్మి, లక్ష్మి, మరియు పర్వీనా, లావణ్య ,పద్మ, స్వప్న, జయశ్రీ ,ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కొమ్ములకు వచ్చి ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పసుపు కొమ్ములు తీసుకెళ్లేందుకు మేనత్త ఇంటికి వచ్చి ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో యువకుడు మృతి చెందిన విషాద ఘటన గొల్లపల్లి మండలంలోని బీబిరాజు పల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలంలోని లంబాడి పల్లి గ్రామానికి చెందిన లెంకల లక్ష్మణ్ (18) గొల్లపల్లి మండలంలోని బీబిరాజు పల్లిలో నివసిస్తున్న తన మేనత్త ఇంటికి పసుపు కొమ్ములు తీసుకెళ్లేందుకు సోమవారం ట్రాక్టర్‌తో వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గ్రామ శివారులో తానే నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలంలో బోల్తా పడింది. ట్రాక్టర్ ఇంజిన్ మీద పడటంతో లక్ష్మణ్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. లెంకల మల్లవ్వ, శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా మృతుడు పెద్దవాడు. చేతికందిన కొడుకు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు."కొడుకా నీకు నూరేళ్లు నిండాయా" అంటూ తల్లి విలపించడంతో లంబాడిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుడి తల్లి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## అటవీశాఖ అధికారులపై దాడి కేసులో నలుగురికి ఆరు నెలల జైలు శిక్ష

రుద్రంగి ప్రభాత వార్త :



గత 2018 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన కేసులో నలుగురి నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష తో పాటుగా రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి, (వేములవాడ) తీర్పు వెల్లడించినట్లు రుద్రంగి ఎస్ఐ మోతీరాం నాయక్ తెలపారు. మండలం లోని మానాల గ్రామానికి చెందిన గుగులోతు మదన్, గుగులోతు గజల్, అజ్మీర బన్సీ, బత్తుల లక్ష్మయ్య అనే వ్యక్తులు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సిద్ధార్థ పై భౌతికంగా దాడి చేసి గాయపరిచినారని ఫిర్యాదు చేయగా 2018 సంవత్సరంలో అప్పటి రుద్రంగి ఎస్ఐ విద్యాసాగర్ రావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసారని, ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ సంద శ్రీనివాస్ కోర్టు నందు సాక్షులను ప్రవేశపెట్టి సాక్షాధారాలు నిరూపించగా, ఇట్టి కేసును కోర్టు పిపి విక్రాంత్ వాదించగా ఇట్టి కేసులో పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ మోతిరామ్ వెల్లడించారు..

## బైక్ ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

### -చికిత్స పొందుతూ యువకుడు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నామపుర్ గ్రామములో చోటు చేసు కుంది.ఏఎస్సై అబ్దుల్ పనీ కథనం ప్రకారం నామపూర్ గ్రామానికి చెందిన బొమ్మేన చందు(21) అను నతడు ఆదివారం రాత్రి 11 గంటలకు ఇంట్లో నుండి అవునూర్ వైపు వెళ్తుండగా గూడెం గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని కింద పడిపోయాడు.చికిత్స నిమిత్తం సిద్దిపేట తీసుకెళ్లగా,ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు.మృతుని తండ్రి ఏల్లం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గ్రూప్ ఫైనాన్స్ మేనేజర్ దుర్మరణం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తారక రామా నగర్ గ్రామంలో విషాదం నెలకొంది.ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో జెల్ల అనుదీప్ అనే యువకుడు మృతి చెందాడు.వివరాలు ఇలా ఉన్నాయి తారక రామా నగర్‌కు చెందిన జెల్ల రవీందర్ కుమారుడు అనుదీప్ జగిత్యాలలోని ఒక గ్రూప్ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు.విధి నిర్వహణలో భాగంగా తన హీరో డియో స్కూటీపై జగిత్యాలకు వెళ్లాడు. ఆదివారం రాత్రి పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా,ధరూర్ గ్రామంలోని కుబోటా ట్రాక్టర్ షోరూమ్ సమీపంలో అదుపుతప్పి స్కూటీపై నుండి కింద పడిపోయాడు.ఈ ప్రమాదంలో అనుదీప్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే స్పందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎంపీడీవో

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం 15 గ్రామ పంచాయతీలలో 148 మంది వార్డు సభ్యులకు సోమవారం రత్నాపూర్ రైతు వేదికలో శిక్షణ తరగతులను ఎంపీడీవో బద్రి శైలజ రాణి ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకుమొదటిరోజు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామీణ చట్టం, గ్రామపంచాయతీ గ్రామ పాలన చట్టాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఇందులో టి వో టి లు ఏం, వేణుగోపాల్, ఏ. రామ్మోహన్, బి. ప్రసాద్, బి. రాజేందర్ లు వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సమ్మిరెడ్డి, దేవరకొండ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్‌తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

కొడుకు చావుకు కారణమనే హత్య

నిందితుడి వద్దనుడి కత్తి, పల్సర్ బైక్, మొబైల్ ఫోన్, స్వాధీనం

వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీకాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్ వద్ద ఈనెల 21న పాత కక్షలతో బేగంపేట గ్రామానికి చెందిన మొలంగూరి కోమురయ్య పై అదే గ్రామానికి చెందిన బుర్ర కొమురయ్య దాడికి దిగడంతో అక్కడికక్కడే కొమురయ్య మృతిచెందిన సంఘటన లో నిందితుడు బుర్ర కొమురయ్య !! రాజ కొమురయ్యను అరెస్టు చేయగా అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి ,పల్సర్ బైక్, మొబైల్ ఫోన్ , స్వాధీనం చేసుకున్నట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు.సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సెంటినరీ కాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్ వద్ద పాత కక్షలను మనసులో ఉంచుకొని దాడికి పాల్పడిన సంఘటన జరిగిన వెంటనే రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు చేరుకొని గాయపడిన వ్యక్తిని వాహనంలో సెంటినరీకాలనీ డిస్పెన్సరికి తరలిం చినా అప్పటికే మరణించినట్లు తెలిపింది. మృతునీ భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనీ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నిందితునీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా కల్వచర్ల మారుతి నగర్ హనుమాన్ గుడి వద్ద నిందితున్ని రామగిరి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగింది.నిందితుడు బుర్ర కొమరయ్య,రాజ కొమురయ్య సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బేగంపేట గ్రామంలో నివాసం ఉంటున్నాడు. 2011వ సంవత్సరంలో నిండితుడి కొడుకు బుర్ర తిరుపతి గుండారం గ్రామంలో యాక్సిడెంట్లు చనిపోయాడు. అట్టి యాక్సిడెంట్ కారణం నిందితుడి బావ అయిన మొలుగూరి సత్తయ్య అతని అన్న మొలుగూరి కొమురయ్య వీరిద్దరి వలన నిందితుడు కొడుకు చనిపోయినాడు అని మనసులో తరచూ బాధపడుతూ వీరిద్దరిని ఎన్నటికైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. వీరిని చంపాలని అనుకున్న ప్రతిసారి ఇద్దరు ఎప్పుడూ ఒకేసారి కనబడకపోవడం జరిగింది. గతంలో చాలా సార్లు నిందితుడి కొడుకు చనిపోయిన విషయంలో తరచు గొడవ పడుతూ చంపుతానని బాధితులను బెదిరించాడు. ఈనెల 21 న సింగరేణి కమ్యూనిటీ హాల్ లో జరిగిన వివాహానికి కొమరయ్య, సత్తయ్య ఇద్దరు తప్పకుండా వస్తారని ఆ సమయంలో వారిని కచ్చితంగా చంపాలని నిర్ణయించుకుని తన యొక్క పల్సర్ బైక్ పైన తన పెద్ద కూతురు ఎక్కించుకొని తన ఇంట్లోని కత్తిని తీసుకొని తన కూతుర్ని పెళ్లి మండపం వద్ద దింపి ఫంక్షన్ హాల్ బయట వేచి ఉన్నాడు. మధ్యాహ్నం సమయంలో సత్తయ్య, కొమురయ్యలు ఇద్దరు కమ్యూనిటీ నుండి బయటకు వచ్చే క్రమంలో గేటు వద్ద నిందితుడు వారికి వెనుక వైపు నుండి వచ్చి అకస్మాత్తుగా మొలంగూరి సత్తయ్య పై తన దగ్గర గల కత్తితో దాడి చేసి అతనిని చంపడానికి ప్రయత్నం చేయగా అతను తన కుడి చేతితో అడ్డుకొనగా దానిపై దాదాపు రెండు మూడు సార్లు అతని చంపడానికి కుడి చేతి పై పొడిచినాడు. అతను తప్పించుకునగా అతని సోదరుడు కొమురయ్య చాతిపై ఎడమవైపు దగ్గర బలంగా పొడవడంతో ఆయన కింద పడి మృతి చెందాడు.దాడి తర్వాత నిందితుడు భయపడి పల్సర్ బైక్ పై కత్తి తీసుకుని పరారైనట్లు ఏసిపి తెలిపారు.కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకోవడం జరిగింది .నేరాస్తుని పట్టుకోవడం లో చాక చక్యంగా వ్యవహరించిన గోధవారిఖని టు టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ. ఎన్.ప్రసాద్ రావు, రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్లు బి.రాజ్ కుమార్, అశోక్ లను ఏసిపి అబినందిచారు.

## మహిళ ఆత్మహత్య

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

పట్టణంలోని తారకరామ నగర్ కాలనీలో సోమవారం ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కడవేరు కనకవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం అండ

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి-భీమారం మండలాల్లో**

**రూ.60 లక్షలతో 6 వివో**

**భవనాలకు శంకుస్థాపన**



మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త :

మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భీమారం మండలం గోవిందరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేసిన విప్, మేడిపల్లి మండలం కొండాపూర్‌లో రూ.20 లక్షలతో 2 మహిళా సమైక్య భవనాలు, కట్లకుంటలో రూ.30 లక్షలతో 3 మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రూ.60 లక్షల వ్యయంతో 6 వివో భవనాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించే వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వ్యాపార రంగంలో నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. కొండాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘ భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని మూడు సార్లు వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొండాపూర్, కట్లకుంట గ్రామాల్లో రూ.24 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించినట్టు చెప్పారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాల ద్వారా బలమైన ఊతమిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిరక్ష్యం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ, కొందరు ఆ నిధులు తమవేనని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో సన్నం బియ్యం పంపిణీ సమయంలో కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చాయని చెప్పారు. కేంద్రంలో 12 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ఏం చేశారో సమాధానం చెప్పాలని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మహిళల గౌరవం, ఆర్థిక స్వయం సమృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్మాణంలో ఉన్న భవనాలు త్వరలో పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో విప్**

కట్లకుంట గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

# మన్నెగూడెం ప్రగతి పథం అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

**రోడ్ల నిర్మాణానికి విప్ హామీ**



భీమారం, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో ఆయన పర్యటించి, నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక హామీలు ఇచ్చారు. గత ఏడాది జూన్ నెలలో శంకుస్థాపన చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని అత్యంత వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడంపై విప్ హర్షం వ్యక్తం చేశారు. భవన నిర్మాణంలో చొరవ చూపిన చెన్నమనేని నర్సింగరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "చిన్నారుల విద్యా వికాసానికి, పౌష్టికాహారానికి అంగన్‌వాడీలు పట్టుకొమ్మలు. ఇంత తక్కువ కాలంలో భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవడం అభినందనీయం," అని విప్ పేర్కొన్నారు.

**ఏళ్ల నాటి రోడ్డు కష్టాలకు విముక్తి!**

మన్నెగూడెం గ్రామస్తుల చిరకాల స్వప్నమైన మన్నెగూడెం తక్కళ్లపల్లి ప్రధాన రహదారి గురించి ఆది శ్రీనివాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ రోడ్డు కోసం మొదటి నుండి ప్రయత్నం చేస్తున్నానని, తొలి విడతలో నిధులు రాకపోయినా.. రాబోయే బడ్జెట్‌లో తప్పకుండా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన్నెగూడెం కోరుట్ల వయా గుర్రాల బాట రహదారి పనులపై కూడా సానుకూలంగా స్పందిస్తూ, ఈ పనులు కూడా త్వరలోనే పట్టాలెక్కేలా చూస్తానని మాట ఇచ్చారు.

**ఆధ్యాత్మికతకు ప్రభుత్వ తోడ్పాటు**

గ్రామంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని విప్ ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు పల్లగుట్టపై నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు ప్రభుత్వ సహాయం అందిస్తామన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో సెంటిమెంట్ మరియు చారిత్రక ప్రాముఖ్యత ఉన్న పురాతన ప్రభురాయుడి గుడి అభివృద్ధికి కూడా ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనుల పట్ల విప్ ఆది శ్రీనివాస్ చూపుతున్న వేగం, స్థానిక సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన మన్నెగూడెం ప్రజల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం బడ్జెట్‌లో రోడ్లకు, దేవాలయాలకి నిధులు వస్తే, గ్రామం రూపురేఖలు మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో వో రవి కిరణ్, ఎంపీడీవో నీరజ, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ వినోద్, ఏఈ విజయ్, గ్రామ సర్పంచ్ నివేదిత రెడ్డి, ఉపసర్పంచ్ తేలు రాజేందర్, మేడిపల్లి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, గంట గంగరాజం, పెడిమల్ల గంగాధర్, రాజారెడ్డి, మనోజ్ రెడ్డి, భీమారం మేడిపల్లి మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భీమారం మండల సర్పంచ్ ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ పైనుంచి పడి వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :.

మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామానికి చెందిన సిరిపురం రాంప్రసాద్ (47) అనునతను గత మూడు సంవత్సరాలు నుండి పెరాలసిస్ వ్యాధి రావడం వల్ల తన యొక్క కుడి చేయి పనిచేయకపోవడంతో మసాజ్ సెంటర్ కు వెళ్లగా అతనిని ప్రతిరోజు సైకిల్ నడిపితే తన యొక్క ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. గత 30 రోజుల కింద సైకిల్ కొనుక్కొని తన ఊర్లో సైకిల్ నడుపుతున్న సమయంలో ఈ నెల 08న మధ్యాహ్నా 3 గంటల సమయంలో చిన్న మెట్పల్లి గ్రామంలో మృతుడు ప్రమాదవశాత్తు సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో తన తల లోపల బలమైన గాయం కావడం వలన మృతుడిని వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుని మేనమామ అనుమల్ల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త.

భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో గల యమధర్మరాజు ఆలయంలో సోమవారం అభిషేక నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి పురుష సూక్తం, శ్రీ లక్ష్మీ ృ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీ ృ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బిజెపి కథలపూర్ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం

కథలాపూర్ ప్రభాతవార్త



రైతు సమస్యల పై భారతీయ జనతా పార్టీ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి, మొక్కజొన్న వానాకాలం లో కొనుగోలు చేసిన మొక్క జొన్న డబ్బులు వెంటనే ఇవ్వాలి. వేసవి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిపించాలి, వరద కాలువకు నీటిని విడుదల చేయాలి. రైతులకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేయాలని లేని పక్షంలో. భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల ప్రక్షాన ఆందోళన చేస్తామని. రాష్ట్ర ప్రభుత్వం ను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ, నరెడ్ల రవి, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, పిడుగు ప్రతాప్, ఆరే శివ, బొమ్మ మధు, కంటే రాజం, లింగమూర్తి, సాయిరెడ్డి, అశోక్, కిషోర్, మహేష్, రాంసింగ్, ప్రవీణ్, శేఖర్, సురేష్, అనుదీప్, గణేష్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డి 40 కెనాల్ లో శవం లభ్యం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజకుమార్ (38) ఈనెల 21న తన తల్లిని మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడగగా తన తల్లి తన దగ్గర లేవని చెప్పగా ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయినాడు. అప్పటినుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో ఎంత వెతికిన తన ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో సోమవారం కోరుట్ల శివారులోని డి 40 కెనాల్ వద్ద శవం ఉన్నదని, పోలీసులకు సమాచారం అందించగా పోలీసు వారు వెళ్లి మృతున్ని అట్టి కెనాల్ నుంచి బయటకు తీశారు. రాజ్ కుమార్ జేబులో ఆధార్ కార్డు లభించడంతో పోలీసులు వారు అతని బంధువులకు సమాచారం అందించగా, మృతుడి రక్త బంధువుల వచ్చి చూసి మృతుడు మామిడి రాజ్ కుమార్ అని గుర్తించినారు. మృతుడు మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది కెనాల్లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా మృతుడి తల్లి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయ నూతన కమిటీ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని గంగంపేట ప్రాంతంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా చెన్నవేణి రాములు, ఉపాధ్యక్షులుగా జీకూరి బాలు, పాలెపు పెద్ద రాజం, పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శిగా అల్లె నరేందర్, క్యాషియర్ గా పాలకు వంశీకృష్ణ తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు, గౌరవ సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

# అంగన్వాడీ కేంద్రంలో సుపోషణ శ్రీమంతం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగరంలోని 42వ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో సి.బి.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం "సుపోషణ" శ్రీమంతం వేడుకలను నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, శిశువుల పౌష్టికాహారం పై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహార ప్రాముఖ్యత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతర సంరక్షణపై వివరించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే శిశువులు బలంగా పెరుగుతారని వైద్య సిబ్బంది సూచించారు. సుపోషణ లక్ష్యంతో సమతుల్య ఆహారం తీసుకోవాలని, అంగన్వాడీ ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి కావ్య హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ద్వారా గర్భిణీలు, చిన్నారులు లబ్ధి పొందాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె భాగ్య, ఏం రమాదేవి, టి సునీత, బీ రాధ, ఏం నిర్మల, పీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు, గర్భిణీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం గర్భిణీలకు ఆశీర్వాదాలతో పాటు పౌష్టికాహార కిట్లు అందజేశారు.

# బొగ్గు నాణ్యతపై సమీక్ష

మార్కెట్ సవాళ్లను ఎదుర్కొనే దిశగా అధికారుల చర్చ

గోదావరిఖని ,ప్రభాతవార్త:




బొగ్గు పరిశ్రమలో మారుతున్న మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచి వినియోగదారుల అవసరాలను తీర్చే దిశగా సింగరేణి యాజమాన్యం సమీక్ష సమావేశం నిర్వహించింది. స్థానిక ఇల్లందు క్లబ్‌లో జరిగిన ఈ సమావేశంలో రామగుండం ప్రాంతాధికారులు పాల్గొన్నారు. సంస్థ నాణ్యత విభాగ ప్రధాన అధికారి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సంస్థ కార్యనిర్వహణ సంచాలకుడు ఎల్.వి. సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బొగ్గు రవాణా మరియు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు, రామగుండం ప్రాంతాధికారి లలిత్‌కుమార్, మార్కెటింగ్ మరియు సమన్వయ విభాగాధికారి తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గనుల ప్రతినిధులు, నాణ్యత విభాగ అధికారులు, విభాగాధిపతులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ సంచాలకుడు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే వినియోగదారుల సంతృప్తి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గనుల వద్ద పనిచేసే ప్రతి ఉద్యోగి బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రామగుండం ప్రాంతంలో వినియోగదారులు బొగ్గు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో మార్కెట్‌ను కాపాడుకునేలా శాతం వంద నాణ్యత సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, నిల్వ, రవాణా ప్రక్రియల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంపై విస్తృతంగా చర్చించారు. రాబోయే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే విధానాలపై అధికారులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సింగరేణి ప్రతిష్టను నిలబెట్టేలా ప్రతి స్థాయిలో సమన్వయం అవసరమని అధికారులు స్పష్టం చేశారు.

# జిల్లాస్థాయి స్వచ్ఛ హరిత విద్యాలయం పురస్కారం పొందిన పి.ఎం.శ్రీ బీర్‌పూర్ పాఠశాల

ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేసిన మండల విద్యాధికారి

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాలజిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ ఎం.పి.పి.ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం జిల్లాస్థాయి స్వచ్ఛ హరిత విద్యాలయ పురస్కారం పొందిన సందర్భంగా జడ్పి.హెచ్.ఎస్.ఎస్ బీర్పూర్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో గౌరవనీయులు మండల విద్యాధికారి సిరిపు నాగభూషణం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ కి ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బీర్ పూర్ మండలం కు జిల్లా స్థాయి "స్వచ్ఛ హరిత విద్యాలయం ,అవార్డు రావడం గర్వకారణం అని అన్నారు. పి.ఎం.శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల జిల్లాస్థాయిలో 92 శాతంతో 5 స్టార్ రేట్ సాధించడం అభినందనీయమని తెలిపారు. కాంప్లెక్స్ సమావేశంలో ఎఫ్.ఎల్ ఎస్, మరియు ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించే విధంగా కృషి



చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిపు నాగభూషణం, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, రిసోర్స్ పర్సన్స్ కడారి ప్రకాష్ , భోగ నాగరాణి, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, బి.స్వరూప, షేక్ రజియా, బి. లలిత, బి. మోనిక, మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

# కార్మికులను వెనక్కి పంపడం అక్షేపనీయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గని కార్మికుల సమస్యలపై టీజీబీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ స్పందించారు. ఆదివారం (22న) ఉదయం తొలి పూట విధులకు వచ్చిన సుమారు 50 మంది కార్మికులను యంత్రం పనిచేయడం లేదని చెప్పి తిరిగి పంపించడం దురదృష్టకరమని అన్నారు. శాశ్వత ఉద్యోగులను విధులకు పిలిచి తర్వాత పని లేదని చెప్పడం తగదని, ఇది కార్మికుల గౌరవానికి భంగం కలిగించేదని పేర్కొన్నారు. యాజమాన్యం ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై యాజమాన్యంతో చర్చించి స్పష్టమైన పరిష్కారం తీసుకురావాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గని అధికారులు కార్మికులతో కలిసి సంప్రదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## బేబీ మోనిక మృతికి నిరసనగా

# కొనరావుపేటలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రభాతవార్త కోనారావుపేట:





నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై నిరసన జ్వాలలు ఎగిశాయి. ఆలయ ప్రవేశం విషయంలో జరిగిన వివాదంలో గణేష్, చంద్రకళ, మోనికలపై సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధు రెడ్డి తదితరులు అత్యంత కిరాతకంగా దాడి చేయడమే కాకుండా, రెండు నెలల పసిబిడ్డ మోనికను పొట్టనబెట్టుకోవడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు నిరసనగా సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కులం పేరుతో జరిగిన ఈ దాడి మరియు పసిబిడ్డ హత్య హేయమని పేర్కొన్నారు. ఘటనకు కారకులైన నిందితులపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే రక్షణ కల్పించడంతో పాటు, ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం చెల్లించాలని, వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి, బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మండల కన్వీనర్ అమర్, రజక సంఘం మండల అధ్యక్షులు చెక్కపెల్లి చంద్రయ్య, జింక వెంకటి, జింక కరుణాకర్, పొన్నం పర్శరాం, గోవర్ధన్, అనిల్, మనోజ్, దాసు మహేష్, అరవింద్, ఇసాక్, జాషువా, విల్సన్, ప్రశాంత్, రఘు, రాహుల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ మండలంలో హైన సంచారం అన్నవాళ్లు

అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరిక

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని మంగెల గ్రామం సమీప ప్రాంతాలలో హైనా (దుప్పిలి) ఆనవాళ్లు గుర్తించి చుట్టుప్రక్కల అడవి ప్రాంతంలో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించారు. గత కొద్ది రోజులుగా బీర్పూర్ మండలంలోని చుట్టుప్రక్కల అడవులలో వన్యప్రాణుల కదలికలు ఉన్నట్టు అందిన సమాచారంతో అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అది హైనా గా నిర్ధారించినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్మపురి అటవీ క్షేత్ర అధికారి శ్రీనాథ్ అటవీ ప్రాంత గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా అటవీ ప్రాంతంలోకి నిర్మానుష్య ప్రాంతంలోకి ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. పశువులను మేపే సమయంలో కాపరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుంపులుగా ఉండాలని తెలిపారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్తు కంచెలు ఏర్పాటు చేయకూడదని దీనివలన వన్యప్రాణులతో పాటు మనుషులకు కూడా ప్రాణాపాయం ఉంటుందని హెచ్చరించారు. హైనా సంచారానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన లేదా అది ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు భయాందోళన చెందకుండా జాగ్రత్త పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# నిలిచిన విద్యుత్ సరఫరా

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** కురిసిన అకాల వర్షానికి అశోక్ నగర్ జంబి గద్దె తో పాటువలు వీధుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే వర్షం నిలిచిన విద్యుత్ సరఫరా గంట వరకు రాకపోవడంతో పలు కాలనీ వాసులు విద్యుత్తు శాఖ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ చిన్నపాటి వర్షానికి గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఏమిటని రాత్రి వేళలో పిల్లలు చదువుకోవడం తో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు

# చందుర్తి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం

భయాందోళనలో మండల ప్రజలు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి, మోత్కూరావుపేట అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించడంతో రైతులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ ప్రాంతంలో పులి సంచారంతో సోమవారం అటవీ శాఖ అధికారులు పులి సంచరించిన ప్రాంతాన్ని సందర్శించి పులి కదలికలను పసిగట్టారు. పులి చందుర్తి మోత్కూరావుపేట అటవీ ప్రాంతంలో పాద ముద్రలను గుర్తించారు, ప్రస్తుతం పులి రుద్రంగి అటవీ ప్రాంతం వైపు వెళ్లినట్లు పాదముద్రల ద్వారా అటవీశాఖ అధికారులు గుర్తించారు, గత పది రోజుల క్రితం చిరుత పులి చందుర్తి మండలం సనుగుల గిరిజన తండాలో సంచరించి లేగ దూడలను హతమార్చింది, చందుర్తి అటవీ ప్రాంతంలో పులి సంచరించడంతో రాత్రిపూట రైతులు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు.

# రెండు నెలల పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### రజక సంఘం డిమాండ్..

### హుజురాబాద్‌లో భారీ నిరసన.. రాస్తారోకో..



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రస్తుత భారతదేశంలో కుల,మతాలకు అతీతంగా ఉంటున్న సమయంలో ఒక్కసారిగా నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర యువజన రజక సంఘం అధ్యక్షులు నిమ్మటూరి సాయికృష్ణ, రాష్ట్ర రజక సంఘం కార్యదర్శి కొలిపాక సారయ్యలు డిమాండ్ చేసారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక సంఘం మహిళలతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయికృష్ణ, సారయ్యలు మాట్లాడుతూ మల్లన్న దర్శనానికి వెళ్లిన చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్యసమాజం తలదించుకోవాల్సి న విషయమన్నారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమని, దాడిలో రెండు నెలల పసిపాప మరణించడం అత్యంత విషదకరమని, ఈఘటనకు బాధ్యులైన వారిపై హత్యకేసు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బాదిత కుటుంబం ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. కనీసం కేసు నమోదు చేయకుండా వారిని వేధించిన పోలీసుల తీరును వారు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వాహణలో నిర్లక్షనం వహించి, నిందుతులకు కొమ్ముకాసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సాయికృష్ణ డిమాండ్ చేసారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, నిందుతులకు శిక్ష పడే వరకు రజక సమాజం పోరాటాన్ని ఆపదని సాయికృష్ణ హెచ్చరించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా యావత్తు రజక లోకం ఏకమై బాధిత కుటుంబానికి మద్దతుగా నిలువాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బాలరాజ్, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక రమేష్, కొండపాక పవన్, నల్ల సుమన్, సుంకరి మొగిలి, వెంకటేష్, లక్ష్మి, రమ, వసంత, భూలక్ష్మి, స్వరూప, రంగలతో పాటు ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, చిలకమారి శ్రీనివాస్, సాదుల రవీందర్, సాగర్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని కుని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### -- బీజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్య మానుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు విమర్శించారు. సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు బిజెపి ఎమ్మెల్యేలపై దాడులు, మరోవైపు హిందువులపై దారుణమైన అకృత్యాలు జరుగుతున్న... ఈ అరాచకాలను తీవ్రంగా ఖండిస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని, బిజెపి ఎమ్మెల్యేలను, ఎంపిలను, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, బిజెపి సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, ఒడ్నాల విజయ్, బొరగాల సారయ్య, గంట సంపత్, దోరి ఐలయ్య, కొడిమ్యాల పవన్ కుమార్, శ్రీధర్, కుత్తాడి కుమారస్వామి, మోటపోతుల రాకేష్, దున్నపోతుల అశోక్, రాజేష్ ఖన్నా, క్యాస వెంకటేష్, నీలం రవీందర్, రామచంద్రం, బోడిగే సుదర్శన్, తూర్పాటి రాజశేఖర్, పర్థం విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణ పేదలకు న్యాయం చేయాలి

### హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓసి జేఏసి జాతీయ నాయకులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓసి లోని పేదల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్ల్యూ ఎస్ పై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్టశక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అన్నారు. పొలాల సమతలీకరణ, చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రపరిచే పనులు, వర్షపు నీటి సంరక్షణ, మట్టి సంరక్షణ చర్యలు వంటి కార్యక్రమాలను పథకంలో చేర్చాలని సూచించారు. దీంతో గ్రామీణ కూలీలకు సంవత్సరమంతా ఉపాధి లభించడంతో పాటు వ్యవసాయోత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.

## ఖనిలో అతిపెద్ద డీమార్ట్‌కు గ్రీన్ సిగ్నల్

### మాతంగి కాలనీలోని అలేఖ్య (నాగిని) థియేటర్ స్థల రిజిస్ట్రేషన్ పూర్తిరూ.1.02 కోట్ల చలాన్ చెల్లింపు.. ఐదేళ్ల వివాదానికి ముగింపు

### డీ మార్ట్ మాల్ నిర్మాణానికి సిద్ధత.. త్వరలో పనుల ప్రారంభం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం నగర పరిధిలోని ఖని మాతంగి కాలనీలో ఉన్న అలేఖ్య (నాగిని) థియేటర్ స్థలంలో ప్రముఖ రిటైల్ సంస్థ డీ మార్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద షాపింగ్ మాల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. యాజమాన్యం తెలిపిన వివరాల మేరకు, సోమవారం స్థల రిజిస్ట్రేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యింది. ఈ రిజిస్ట్రేషన్‌కు గాను డీమార్ట్ యాజమాన్యం రూ.1,02,87,200 చలాన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించింది. ఒకే స్థల రిజిస్ట్రేషన్‌పై కోటి రూపాయలకు పైగా చెల్లింపులు జరగడం ద్వారా రిజిస్ట్రేషన్ శాఖకు గణనీయమైన ఆదాయం లభించినట్లు అధికారులు పేర్కొన్నారు.గత ఐదేళ్లుగా స్థల వివాదాలు, ఇతర పరిపాలనా కారణాలతో ఈ అంశం పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం సమస్యలు పరిష్కారమై నిర్మాణానికి అడ్డంకులు తొలగినట్లు సమాచారం. ఈ పరిణామంతో స్థానిక వ్యాపార, వాణిజ్య వర్గాల్లో చైతన్యం నెలకొంది. ఇప్పటికే మాల్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పొందామని, అనుమతుల ఫీజులుగా రూ.48 లక్షలు చెల్లించినట్లు డీమార్ట్ యాజమాన్యం వెల్లడించింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మాల్ ఏర్పాటుతో ప్రాంతీయ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు ఒకేచోట లభించడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. నగర అభివృద్ధికి ఇది మరొక మైలురాయిగా నిలుస్తుందని వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

### కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు గర్భిణీలు పోషకాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ సింగం శ్రీహరి, ఉప సర్పంచ్ లంబ రాజులు సూచించారు. సోమవారం మండలంలోని నిజామాబాద్ గ్రామం లోని అంగనవాడి కేంద్రాల్లో గ్రామస్థాయి పర్యవేక్ష ణకమిటీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరంలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. కిశోర బాలికలు సమతుల్య ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కనకమ్మ, అంగన్ వాడిటీచర్లు విజయలక్ష్మి, సింగం శ్యామల, తల్లులు, గర్భిణీ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని పరామర్శించిన ప్రభుత్వ విప్

### కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల తిరుపతి తల్లి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం బాధితుని ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మాజీ ఎంపిటిసి ప్రవీణ్, నాయకులు బండ నరసయ్య, గణేష్,రసీదు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

### వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు నిర్వహించే జనరల్ ఓరియంటల్ శిక్షణ తరగతులను ప్రారంభించారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు గ్రామాలలో నిర్వహించిన నిర్వహించే బాధ్యతలపై ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే వార్డు సభ్యులు వార్డు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ట్రైనర్లు గ్రామసభలపై వివిధ నిధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ రమేష్ సూపరింటెంట్ ఉపేందర్ మరియు టిఓటిలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పర్మిట్ రూములు నిబంధనలను అతిక్రమించి బారులను తలపించే విధంగా నడిపిస్తున్నారని ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం ఆరోపించారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వైన్ షాపులు పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని జిల్లా సమీకృత కార్యాల సముదాయం ఎదుట ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దశరథం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ బారులను తలపించే విధంగా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కలెక్టర్ స్పందించి పర్మిట్ లు, బెల్ట్



షాపులు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ స్త్రీ సంఘటన నాయకురాలు మచ్చ అనసూర్య , గుజ్జె దేవదాస్ జక్కని సరవ్వ,చక్కని రాజేశ్వరి,సత్తవ్వ, లత , ఉమా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ రజితోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: సిరిసిల్ల హరిహర అయ్యప్ప దేవస్థానం రజితోత్స వ వేడుకల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ట మూర్తులకు మూల మంత్రలతో హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సి పల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి దంపతులు ఆలయంలో నిర్వహించే హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నామని తెలిపారు .ఈ హోమ పూజా కార్యక్రమంలో శ్రీ రాచ



విద్యాసాగర్ గురుస్వామి , కౌన్సి లర్ సభ్యులు గెంట్యాల శ్యామల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి శ్రీనివాస్ , మాజీ కౌన్సి లర్ గడ్డం చందన భగవాన్ , గుడిపాటి చంద్రశేఖర శర్మ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు .

## కాలేశ్వరం II ప్యాకేజ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..అసంపూర్తిగా ఉన్న కాలేశ్వరం 11 ప్యాకేజ్ కాల్వ పనులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని తంగళ్ళపల్లి మండల పలువురు సర్పంచులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు కాలేశ్వరం ప్రాజెక్టు ఎల్ ఎం సి 11/6,11/5,11/4 లకు సంబంధించిన కాలువ పెండింగ్ పనులు తొందరగా పూర్తి చేయాలని సర్పంచులు పేర్కొన్నారు. ఎండాకాలం దృష్ట్యా పంటలు ఎండిపోకుండా ఉండాలంటే కాల్వపనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు



పుర్మాని రాజశేఖర్ రెడ్డి,సర్పంచ్ లు ఆత్మకూరు జ్యోతి అనిల్,అంచ శ్రీనివాస్ రెడ్డి,నాయిని సాయికృష్ణ గౌడ్,చేన్నవేణి పరశురాములు,ఉప సర్పంచ్ గణపురం శ్రీనివాస్,యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా కోఆర్డినేటర్ శైలజ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి భౌతిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ "ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో గీతానగర్ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కోర్డినేటర్ శైలజ హాజరై మాట్లాడుతూ ఎఫ్ పి ఎస్ టి ఆధ్వర్యం లో 8,9 వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. చిన్ననాటి నుండే సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి అన్నారు.రాష్ట్ర స్థాయికి



ఎంపికైన ఎ.హరిణి, సుద్దాల, అల్వియా ఎల్లారెడ్డిపేట , హారిక , రహింఖన్ అభినందించారు.ఈ కార్యక్రమం జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, పాఠశాల హెచ్ఎం శారద జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపెల్లి శ్రీనివాస్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 154దరఖాస్తుల స్వీకరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుండి 154 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ!!దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని



ఆదేశించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## అపెక్స్ నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రతిభ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాథ్స్ , సైన్సెస్ నిర్వహించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్లో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులను పొందారు. సోమవారం హైదరాబాదులో సిబిఐ రిటైర్డ్ అధికారి లక్ష్మి ్మ నారాయ, కృష్ణ చైతన్, ప్రభాకర్ రావుల చేతుల మీదుగా అవార్డుల ను వై. నిహిత్ (3వ తరగతి) రాష్ట్ర ర్యాంక్ 2 ,ఆర్. శివఫణి (4వ తరగతి) జోనల్ ర్యాంక్ 1 , జోనల్ ర్యాంక్ 3సాన్విత (5వ తరగతి అందుకున్నారు . హైస్కూల్ కరస్పాండెంట్ నాగుల సంతోష్ విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనకు అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక పరీక్షలో అగ్రశ్రేణి ర్యాంకులు సాధించడానికి వీలుగా విద్యార్థులకు జాగ్రత్తగా శిక్షణ ఇచ్చి మార్గనిర్దేశం చేసిన కోఆర్డినేషన్ తో ఒలింపియాడ్ ఉపాధ్యాయుల అంకితభావ కృషిని ఆయన అభినందించారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 27 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## దీక్షా శిబిరం భగ్నం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని పెద్దలింగాపూర్ లోగత 13రోజులుగా రైతులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆదివారం అర్ద రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు భగ్నం చేశారని రైతులు వాపోయారు.పెండింగ్ లోఉన్న కాలువ పనులు పూర్తి చేయాలనీ ఆయా గ్రామాల రైతులు దీక్ష చేస్తున్న విషయం విధితమే.అయితే దీక్ష కోసం రైతులు వేసిన టెంటును పూర్తిగా ధ్వంసం చేసి, చిందర వందర చేయడముతో రైతులు ఒక్క సారి అవాక్కయ్యారు.బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా దీక్ష విరమించబోమని రైతులు సోమవారం హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజే త

ముస్తాబాద్ ప్రభాత వార్త..



..ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన దోమల దివ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యములో చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ విజయ్, భాను,ఎద్దండి మహేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా వినియోగాన్ని అరికట్టాలి

## -మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

## -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు చేపట్టాల్సి న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, యువతను దారి తప్పించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి యువతను రక్షించే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు అవసరమైన పునరావాస సేవలు అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దుల వద్ద తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసి, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచి, వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థలు పోలీసు శాఖతో సమన్వయం చేసి యువతలో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజ సహకారంతోనే మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సుజాత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ, జిల్లా విద్యాధికారి కె. రాము, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో సోమవారం రోజున జగిత్యాల జిల్లా పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్ యువతకు అవగాహన కల్పించుటకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును చిన్నాభిన్నం చేసుకోవద్దని, ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం యువతను పెడదోవ పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల విక్రయానికి పాల్పడినా లేదా వాటిని వినియోగిస్తూ పట్టుబడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. యువత కేవలం చదువు, ఉపాధి అవకాశాలపై మాత్రమే దృష్టి సారించి, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసినా, భయం లేకుండా వెంటనే జగిత్యాల జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసుల సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# పసిపాప హత్యపై కొడిమ్యాలలో ర్యాలీ

## -నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకున్న అమానుష ఘటనపై కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రెండు నెలల పసిపాప ఆత్మకు శాంతి చేకూరాలని మౌనంగా నివాళులు అర్పించారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా రజక కుటుంబానికి చెందిన గణేష్, మోనిక దంపతులు ఆలయంలోకి ప్రవేశించారని ఆరోపిస్తూ కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా ఇంకా కుల వివక్షతో ఇలాంటి దారుణాలు జరగడం బాధాకరమని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం అని సంఘాల నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, రజక సంఘం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా

# పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు ఉండవు

## -మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగరంలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మానేరు డ్యాం సమీపంలోని నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. 14, 34, 35 ఎంఎల్‌డీ పంపుహౌజ్‌ల పనితీరు, మోటార్ పంపులు, నీటి శుద్ధీకరణ ప్రక్రియలను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లలో వాల్వ్ లీకేజీలు, మరమ్మతులపై అధికారులకు సూచనలు జారీ చేశారు. హై లెవల్ రిజర్వాయర్‌ను తనిఖీ చేసి, ఎక్కడా నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విలీన గ్రామాల డివిజన్లకు రోజువారీ త్రాగునీటి సరఫరా లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. సమ్మర్ యాక్షన్ ప్రణాళికలో భాగంగా రూ.49 లక్షల నిధులతో పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అమృత్2 పథకం కింద పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఫిల్టర్ బెడ్‌లలో క్లోరినేషన్ ప్రక్రియను



కట్టుదిట్టంగా అమలు చేసి, సురక్షిత నీటిని అందించాలని అధికారులకు ఆదేశించారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మానేరు డ్యాంలో నీటి మట్టం తగ్గడంతో ఆల్టర్నేట్ సప్లై అమలు చేస్తున్నామని తెలిపారు. నాలుగు బూస్టర్ పంపులు ప్రారంభించి సరఫరాను మెరుగుపరుస్తామని చెప్పారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థకు 41, హౌసింగ్ శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై బిజెపి రాస్తారోకో

మానకొండూర్: ప్రభాత వార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.రామచంద్రరావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అరెస్టులను నిరసిస్తూ మానకొండూర్లో బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. అరెస్టులను నిరసిస్తూ కరీంనగర్, వరంగల్ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మానకొండూర్ సిఐ సంజీవ్, పోలీస్ సిబ్బంది రాస్తారోకో చేస్తున్న పల్లె చౌరస్తాకు చేరుకుని బిజెపి నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మీస రమణయ్య,



సొన్నాకుల శ్రీనివాస్, శీలం కుమార్ యాదవ్, మిరాల హరీష్ యాదవ్, మార్కొండ రమేష్, బలరాం, తిరుపతి, శ్రీనివాస్, అశ్విన్, రాజు, రాజయ్య, చందు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పతకాల పంట

### వివిధ క్రీడల్లో 35 పతకాలతో సత్తా చాటిన సిబ్బంది

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నాల్గవ పోలీస్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీల్లో కరీంనగర్ పోలీస్ విభాగం అసాధారణ ప్రతిభను కనబరిచింది. వివిధ విభాగాల్లో పోటీ పడిన పోలీస్ అధికారులు, సిబ్బంది వారి నైపుణ్యంతో మొత్తం 35 పతకాలను కైవసం చేసుకున్నారు. అందులో 9 స్వర్ణ, 13 రజత, 13 కాంస్య పతకాలు ఉండటం విశేషం. పతకాలు పొందిన వారిలోమాధవి (ఏసీపీ)టేబుల్ టెన్నిస్‌లో 2 స్వర్ణ పతకాలు, బాడ్మింటన్‌లో రజత పతకం, యోగాలో కాంస్య పతకాన్ని సాధించారు. జి. రవి కిరణ్ ఇన్‌స్పెక్టర్ బాడ్మింటన్‌లో కాంస్య పతకం, సింగిల్ షటిల్‌లో రజత పతకం గెలుచుకున్నారు. ఎ. స్వప్న ఆర్మ్ రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్ (డబుల్స్), టేబుల్ టెన్నిస్ (టీమ్) విభాగాల్లో మొత్తం 3 స్వర్ణ పతకాలు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఎల్. శ్రీజ టేబుల్ టెన్నిస్ (డబుల్స్), టేబుల్ టెన్నిస్ (టీమ్) విభాగాల్లో 2 స్వర్ణ పతకాలు, అలాగే టేబుల్ టెన్నిస్ (సింగిల్స్) లో రజత పతకం సాధించారు. శ్రీధర్ కానిస్టేబుల్ స్విమ్మింగ్ పోటీల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సాధించి బహుముఖ ప్రతిభను ప్రదర్శించారు. జె. సాయి దీప్ వాటర్ స్పోర్ట్స్ విభాగంలో స్వర్ణ ,కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఎండి సోహైల్ రెజ్లింగ్ (కుస్తీ) లో కాంస్య పతకం, ఎం. అరుణ పవర్ లిఫ్టింగ్ లో రజత పతకం, కె. గౌతమి ప్రసన్న , ఎల్. జయ కబడ్డీ లో కాంస్య పతకాలు, డి. బాలకృష్ణ , ఎ. శంకర్ యోగా లో చెరో 2 రజత పతకాలు, ఎండి సల్మాన్ అలీ జూడో లో కాంస్య పతకం, మల్లేష్ బాడ్మింటన్ లో కాంస్య పతకం, డి. రాజు డిస్కస్ త్రో లో రజత పతకం, వై. రవి కుమార్ ఆర్మ్ పవర్ లిఫ్టింగ్ లో రజత పతకం, కె. గణేష్ (ఆర్ఎస్ఐ) బాడీ బిల్డింగ్ లో రజత పతకం, ఎ. తిరుపతి హ్యామర్ త్రో లో రజత పతకం, పి. ఉమారాణి(ఏఎస్ఐ) టేబుల్ టెన్నిస్‌లో ఒక కాంస్య , షటిల్‌లో 3 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కఠినమైన విధి నిర్వహణలో ఉంటూనే క్రీడల పట్ల అంకితభావం ప్రదర్శించి, పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ విజయాలు శాఖలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

## మానకొండూర్‌లో వార్డు సభ్యులకు శిక్షణ

మానకొండూర్: ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు సోమవారం జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడత శిక్షణా కార్యక్రమంలో భాగంగా మానకొండూర్, అన్నారం, రాఘవాపూర్, లలితాపూర్, దేవంపల్లి, కెల్లేడు, పోచంపల్లి, లింగాపూర్, శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంపై అవగాహన కల్పించారు. పారదర్శకత, జవాబుదారితనం, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ వరలక్ష్మి, ఎంపిఓ సతీష్ రావు, ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్, గంగిపల్లి పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, రంగపేట పంచాయతి కార్యదర్శి బొంతల తిరుపతి, శంకరపట్నం మండలం ధర్మారం, రాజాపూర్ పంచాయతీ కార్యదర్శులు దాసరి వీర ప్రతాప్, సోల్లేటి సంపత్ పాల్గొన్నారు.

# ముగిసిన చదరంగం పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 13, ఓపెన్ చదరంగం పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. వివిధ ప్రాంతాల నుంచి 180 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనగా, గెలుపొందిన క్రీడాకారులకు17000 నగదు బహుమతి, వివిధ కేటగిరీలో గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోస్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాత్రిక అన్వేషణ సీఈవో సాయి కృష్ణ భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్ కంకటి, వి అనూష్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ మార్క అనిల్ కుమార్ , కోచ్ శివ కృష్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు ఘన సన్మానం

## పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ (జి ఆర్)

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పద్మశాలి కౌన్సిలర్లను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ గుడి ప్రాంగణంలో పద్మశాలి సేవ సంఘం కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ జి ఆర్ ప్రజలు ఇచ్చిన ఈ విజయం విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ (జి ఆర్) మాట్లాడుతూ.. గెలిచిన ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం కావాలని సూచించారు. ముఖ్యంగా వీధి దీపాలు, రోడ్ల మెరుగుదల, పరిశుభ్రత నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో చేరేలా కృషి చేయాలని కోరారు. ప్రజలు సమస్యతో వచ్చేటప్పుడు వెంటనే స్పందించి వార్డు అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, సత్సంగ్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)అన్నారు. అంగన్వాడీ టీచర్ ఆయమ్మ లతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని తెలిపారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధికి పునాది వంటివని చైర్మన్ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తామని స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు చైర్మన్ పర్యటనను అభినందిస్తూ చిన్నారుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ మంచ రవి చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కమలాపూర్ ఎంపీడీఓ గుండె బాబు ను, కమలాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు సరైన నైపుణ్యాలు లేక తగు ఉద్యోగాలు పొందలేకపోతున్నారని, కావున కమలాపూర్ మండల కేంద్రంలో మల్టీ లెవల్ (సిస్టమ్స్), ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, స్టిచ్చింగ్ వంటి తదితర మొదలగు స్కిల్స్ నేర్పించే డెవలప్మెంట్ సెంటర్, ట్రెనింగ్ ఏర్పాటు చేసి కమలాపూర్ మండల యువతీ, యువకులకు గొప్ప సదవకాశాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, మాట్ల రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ పిహెచ్సిలో,హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ప్రారంభం...

ఊపిరితిత్తుల పరీక్షలకు ఉచిత శిబిరం...



**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే శిబిరం నిర్వహించారు. సోమవారం ఎక్స్‌రే శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ భాస్కర్, మహేష్, హెల్త్ సూపర్వైజర్లు, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈరోజు 72 మందికి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఉచిత ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించబడింది. రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి లేకపోవడం లేదా బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు, వల్న రేబుల్ గ్రూపు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ ఎక్స్‌రే యంత్రం ద్వారా నిమిషాల్లోనే ఫలితాలు వెల్లడవుతాయి. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో వ్యాధిని త్వరగా గుర్తించడం సాధ్యమవుతుంది. పరీక్షలు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా మందులు అందజేయబడతాయి. కమలాపూర్ మండల పరిధిలోని ప్రజలు, ఈ శిబిరానికి హాజరై తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు.

# వార్డు సభ్యులకు శిక్షణ...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;



జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ్యుల అధికారాలు విధులు బాధ్యతలు విషయమై ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి అందుబాటులో ఉన్న నిధులు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన నిధులు ఎలా ఖర్చు చేయాలి, ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఏ విధమైన పనులు చేపట్టాలి గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలంటే వార్డు సభ్యుల విధులు బాధ్యతలు ఏ విధంగా ఉంటాయి అనే పూర్తి వివరాలు సభ్యులకు వివరించారు. 23వ తేదీ నుండి ఐదు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఓటి గుర్రం రాములు, మండల పంచాయతీ అధికారి బి వెంకటేశ్వర్లు, 20 గ్రామాల వార్డు సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్..

విజేతగా నిలిచిన లేవన్ స్టార్స్ జట్టు..

**కమలాపూర్: ప్రభాత వార్త.**కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు ఫైనల్ మ్యాచ్ ఆసక్తికరంగా జరిగింది. డార్క్ స్క్వాడ్ జట్టు మరియు లేవన్ స్టార్స్ జట్టుకు మధ్య అత్యంత పోటాపోటీగా జరిగిన పోరులో లేవన్ స్టార్స్ జట్టు విజేతగా నిలిచింది. కేపీఎల్ కమలాపూర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో ఎలెవన్ స్టార్స్ జట్టు డార్క్ స్క్వాడ్ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి మొట్టమొదటి కేపీఎల్ ట్రోఫీని అందుకుంది. ఈ టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా మోటం నిరంజన్, మరియు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా చొప్పరి అరుణ్ ట్రోఫీని అందుకున్నారు. కమలాపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ స్పాన్సర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మోటం కుమారస్వామి చేతుల మీదుగా ఫైనల్లో గెలిచిన లెవెన్ ఎలెవన్ స్టార్స్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మోటం కుమారస్వామి, పెరుమండ్ల పరశురాములు, కమలాపూర్ సమ్మక్క కమిటీ చైర్మన్ చేరాల రోహిత్, వార్డు మెంబర్లు గంధసిరి అనిల్, మోటం నాగరాజు, మార్క అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోటం కుమార స్వామి మాట్లాడుతూ, "కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులకు అభినందనలు" తెలిపారు.



# చిన్నతనం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలి..

కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్ మండలంలోని ఉప్పల్, గూడూర్, అంబాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దుష్పరిణామాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చిన్నతనం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎలాంటి బలహీనతలు ఉండరాదని, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 22 స్కూల్స్ లలో సుమారు 500 మంది విద్యార్థిని, విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి, ప్రోత్సహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి మాట్లాడుతూ సర్వోదయ సంస్థ వారు విద్యార్థులను ప్రోత్సహించి వారికి భవిష్యత్తు ప్రణాళికలు గురించి చట్టాలపై అవగాహన కల్పించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సర్వోదయ ఫీల్డ్ కో ఆర్డినేటర్ అక్తర్, సుహాసిని పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టి వేత...

కేసు నమోదు.

**వీణ వంక, ప్రభాత వార్త:** వీణ వంక మండలం కొండపాక మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన రామగుండం రాజకుమార్ ట్రాక్టర్ లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆదివారం ఇసుకను తరలిస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్లిన పోలీస్ లకు ఎదురుకావడంతో పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించి యజమాని రాజకుమార్ , డ్రైవర్ గట్టయ్యలపై కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# పసిపాప మృతికి కారణమైన పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

## బీసీ జేఏసీ డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నాగర్ కర్నూలు జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై దాడి చేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయాన్ని పెత్తందారులు తమ గుప్పిట్లో ఉంచుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, వారి దాడిలో చిన్నారి ప్రాణాలు పోవడం అమానుషమని మండిపడ్డారు. సీఎం సొంత జిల్లాలో బహుజనులపై దాడులు జరుగుతున్నా రేవంత్ రెడ్డి స్పందించకపోవడం దారుణమన్నారు. బాధితురాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసుల వైఖరి కుల వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని, దోషులను రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రజక సంఘం



జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, ఏఐఎసఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలసాని లెనిన్, టీఆర్పీ పార్టీ రాష్ట్ర నాయకులు గుండవేన స్వామి యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి సందీప్, కేవీపీఎస్ నాయకులు శ్రావణ్, కళ్లపల్లి అశోక్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో అంబరాన్నంటిన ఆనందోత్సవ్ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆనందోత్సవ్2026' వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం సాయంత్రం గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు హాజరైన ఈ వేడుకలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న గాయత్రి విద్యా నికేతన్ ప్రస్థానం తల్లిదండ్రులు, మిత్రుల సహకారంతోనే సాధ్యమైందని కృతజ్ఞతలు తెలిపారు. కరెస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో 9వ తరగతి విద్యార్థుల స్వాగత గీతం, 8వ తరగతి విద్యార్థుల కాళీమాత నృత్యం, రైతుల కష్టాలను ప్రతిబింబించే ప్రదర్శనలు, 'ఆపరేషన్ సింధూర' నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రాథమిక విభాగం విద్యార్థుల తల్లులు సైతం నృత్య ప్రదర్శనలు చేయడం విశేషం. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసంలో పాఠశాల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది. విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# మహిళల రక్షణే లక్ష్యం..

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: దయ అరుణ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మహిళల రక్షణ, సమానత్వం మరియు సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూరులోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం కోసం 1098, 181, 14567, 155326, 15100 వంటి టోల్ ఫ్రీ నెంబర్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ ప్రతినిధి సతీష్, సంబంధిత అధికారులు, నూతన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు టీఎన్జీఓల ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్యను టీఎన్జీఓ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేసే టీఎన్జీఓ సంఘానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి చైర్మన్ కావడం నగరాభివృద్ధికి శుభపరిణామన్నారు. జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ ప్రతినిధులు ఎడ్ల కొమురయ్య, అయిరెడ్డి సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, మనోహర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అరుణ్, శ్రీనివాస్, మధుకిరణ్ తదితరులు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సి ఎస్ ఆర్ నిధులతో గ్రామీణ, విద్యాభివృద్ధి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో సిఎసఆర్ నిధుల ద్వారా గ్రామీణ, విద్యాభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కలెక్టర్ ఎం.ఓ.యూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారత, నీటి భద్రత, యువతకు నైపుణ్య అభివృద్ధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ముకుంద్ త్రివేది క్లస్టర్, సిఎసఆర్ హెడ్ శ్వేత పునీత, ప్రజా వ్యవహారాల మేనేజర్ (తెలంగాణ) కె.కృష్ణ, డీఎంఒ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి ఆయన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండలానికి చెందిన బి. సదయ్య అసైన్మెంట్ భూమి పట్టా కోసం, మందమర్రికి చెందిన నంది పుష్పలత అక్రమ నిర్మాణాల తొలగింపుపై, అలాగే ఓదెల మండలానికి చెందిన వి. పైడయ్య వారసత్వ పట్టా పుస్తకం జారీ చేయాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. స్పందించిన కలెక్టర్, ఆయా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్త రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రామగుండం




పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ 2026 (రెండవ దశ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం స్థానిక బి పవర్ హౌజ్ ఏరియాలో నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని లారీ, ఆటో మరియు స్కూల్ బస్సు డ్రైవర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా లేన్ క్రమశిక్షణ పాటించాలని, ఓవర్‌టేకింగ్ ఎల్లప్పుడూ కుడి వైపు నుండే చేయాలని, ఎడమ వైపు నుండి చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎప్పుడూ రహదారికి ఎడమ వైపునే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు, ఎస్సైలు జి. హరి శేఖర్, ఎన్. రామరాజు, సిబ్బంది పాల్గొని డ్రైవర్లకు రహదారి నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 28 వరకు కొనసాగే ఈ వారోత్సవాలను ప్రజలు, డ్రైవర్లు సద్వినియోగం చేసుకొని ప్రమాద రహిత సమాజానికి సహకరించాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై రామగుండం ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఏడుగురు వ్యక్తులను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటేష్ దుర్వ ముందు సోమవారం హాజరుపరిచారు. విచారణ అనంతరం, మద్యం సేవించి వాహనం నడుపుతూ రెండోసారి పట్టుబడిన ఒక వ్యక్తికి న్యాయమూర్తి మూడు రోజుల జైలు శిక్ష విధించగా, మిగిలిన ఆరుగురికి రూ. 12,000 జరిమానా విధించారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని వెంటనే కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు తెలిపారు. ప్రాణాపాయం కలిగించేలా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో మొట్టమొదటిసారిగా విద్యార్థులకు తెలుగు టాలెంట్ టెస్ట్

**అభినందించిన జిల్లా విద్యాధికారి**

మల్యాల /ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని విద్యాశాఖ మానవ వనరుల కేంద్రంలో సోమవారం మూడు మండలాల పరిధిలోని విద్యార్థులకు తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు, ఈ సందర్భంగా, మల్యాల, కొడిమ్యాల , పెగడపల్లి మండలాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు,. ప్రభుత్వ పాఠశాలలోని ఆరు నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు తెలుగు టాలెంట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ టెస్ట్ కు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షను తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా మల్యాల లో నిర్వహించడం గర్వకారణమని విద్యాధికారు లు పేర్కొన్నారు, కాగా, మూడు మండలాల మండల విద్యాధికారులు సంపూర్ణంగా సహకరించి ఉపాధ్యాయులను ప్రోత్సహించి పరీక్షకు హాజరైన విద్యార్థులను కూడా అభినందించారు. అన్ని సబ్జెక్టుల వారిగా టాలెంట్ టెస్ట్ లు నిర్వహించిన విధంగానే తెలుగు టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి కె. రాము, ఈ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి, మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు, కొడిమ్యాల మండలం ఎంఈఓ శ్రీనివాస్, పెగడపల్లి మండల ఎం ఈ ఓ సులోచన, ఎస్ ఆర్ పి కటుకోజ్వల మనోహరచారి,. డాక్టర్. గంగాధర్,శేషగిరి, నరేష్,హేమదుల్లా ఖాన్, కార్యక్రమానికి రూపకల్పన చేయగా , టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, తెలుగు సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తాటిపల్లి గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థి కమలిని ఈనెల 21 ,22 తేదీలలో హైదరాబాదులోని సరూర్నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ యోగ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి లో సిల్వర్ మెడల్ సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఈ విద్యార్థి ట్రెడిషనల్ విభాగంలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించి, సిల్వర్ మెడల్ సంపాదించినట్లు, అంతేకాకుండా పలుసార్లు రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని గతంలో జాతీయస్థాయిలో కూడా ఎంపికై ఇప్పుడు రాష్ట్రస్థాయి సిల్వర్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ మానసతో పాటు పిఈటి మధులిక,ఎంఈఓ జయసింహారావులు అభినందించారు,

## పీహెచ్‌డి పట్టా పొందిన గౌతమిని సన్మానించిన నాయకులు

రామడుగు, ప్రభాతవార్త.



తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రామడుగు మండల కేంద్రానికి చెందిన బాసర వేణి గౌతమి వ్యవసాయ రంగంలో పి హెచ్ డి పట్టా ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ సందర్భంగా గౌతమిని శాలువతో సత్కారించి సన్మానించారు. అనంతరం టిఎంపిఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సంఖ్య బలము ఉన్న ముదిరాజులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. రామడుగు మండల కేంద్రంలో ఒక ముదిరాజు పేద కుటుంబం నుండి ఉన్నతంగా చదువుకుని యావత్ తెలంగాణ యువతకి గౌతమి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి పురం రాజేశం, ఎరవేణి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేశం ,నాయకులు మామిడి దిలీప్ కుమార్, జిట్ట వేణి అంజిబాబు, రాగం లక్ష్మయ్య, రాగం రవి, మహేష్,రాగం కనకయ్య స్థానిక ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## వెనుక నుండి లారీని ఢీకొని వ్యక్తి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ సుభాష్ రోడ్డు కు చెందిన నల్లూరి నరేష్ (24)అనునతను డెకరేషన్ పనిచేసి జీవిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున అందాద 1:30 గంటల సమయంలో తన యొక్క స్నేహితుడు యొక్క బైకుపై మెట్పల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్కు డెకరేషన్ పనిచేయడానికి వెళుతున్నారు. కోరుట్ల ఎస్ఎఫ్ఎస్ స్కూల్ క్రాస్ రోడ్ వద్దకు చేరుకునేసరికి అక్కడ జాతీయ రహదారిపై ఎలాంటి సిగ్నల్స్ హెచ్చరికలు చూపకుండా, సరియగు నివారణ ప్రమాణాలు పాటించకుండా నిరక్ష్యంగా వాహనాన్ని జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ ఆపగా నల్లూరి నరేష్ అను అతను అట్టి లారీని గుర్తించక అట్టి లారీకి వెనుక నుండి గుద్దడంతో అతని తలకు తీవ్రమైన రక్త గాయాలు అవడంతో వెంటనే అతన్ని హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిబంధనలను పాటించకుండా జాతీయ రహదారిపై లారీని ఆపిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి నల్లూరి యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నాను.

## దోషులను బహిరంగంగా ఉరితీయాలి

**రజక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంతి సారపు సంపత్**

చొప్పదండి ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లాలో కొమ్మెర గ్రామంలో రజక కులస్తులను దేవాలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకొని పసిపాప ప్రాణాలు తీసిన దోషులను బహిరంగంగా ఉరితీయాలని తెలంగాణ రజక విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు దొంతిసారపు సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహారిస్తుంది అని అన్నారు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు చర్యలు తీసుకోకుంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలందరము కలిసి ఉద్యమం చేపడుతమని పేర్కొన్నారు. ఫైండ్ల శ్రీనివాస్ పెద్దేల్లి అనిల్ నల్లతీగాలా రాజేష్ బూతుకూరి శివ సంబోదు సునీల్ మండలంలోని అన్ని గ్రామాల రజక సంగం అధ్యక్షులు పాల్గొన్నారు

## మల్యాలలో ఉరుములు మెరుపులతో వర్షం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలో సోమవారం ఉదయం నుండి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మబ్బులు కమ్ముకొని సోమవారం రాత్రి అక్కడక్కడ బలమైన గాలి దుమారం, ఉరుములు మెరుపులతో తేలికపాటి వర్షం కురిసింది, దీంతో మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా కు తీవ్ర అంతరాయం కలిగింది, కాగా, బలమైన గాలులు వీచడంతో పూతకు వచ్చిన మామిడి తోటల పై ప్రభావం చూపింది, ఇప్పటికే నష్టాల్లో ఉన్న మామిడి రైతులకు ఇప్పుడే కాస్త పూతకు వచ్చిన మామిడి చెట్లు గాలి వల్ల పూతరాలిపోయి నష్టం కలిగించింది, అకాల వర్షం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు,

## గ్రామాభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావడం అభినందనీయం

**ఏఎస్పీ రిత్విక్ సాయి**

చందుర్తి ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావడం అభినందనీయమని, గ్రామాభివృద్ధికి విశేషంగా సేవలందిస్తున్న ఎన్నారైల కృషి గొప్పదని వేములవాడ ఏఎస్పీ రిత్విక్ సాయి అన్నారు.సోమవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో దుబాయ్ గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో వైకుంఠ రథాన్ని, గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో తో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మల్యాల దుబాయ్ గ్రూపు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. చివరి మజిలీకి రూ,,3లక్షల తో వైకుంఠ రథాన్ని గ్రామస్తుల కోసం అందుబాటులోకి తీసుకురావడం తోపాటు గ్రామ అభివృద్ధిలో రూ,,15 లక్షల రూపాయలు సమకూర్చిన దుబాయ్ గ్రూప్ సభ్యులు, గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.



## సీఎం దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి ప్రభాతవార్త:

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ల అక్రమ అరెస్టు లు నిరసనగా బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ 8 వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్ మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, చల్ల అనుష్ ,సిరిపురం శ్రీను,తడూరి శివ,జాగిరి రాజేందర్,ఆకాష్,సాంబోజి సాయి,వద్దూరి సుధాకర్,లక్ష్మీపతి,అజయ్ తదితరులు పాల్గొన్నారు



## పోతారంలో మహిళ ఇంట్లో దొంగతనం

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని పోతారం గ్రామంలో భోగ ఉమారాణి అనే మహిళ ఇంట్లో దొంగతనం జరిగింది, ఆదివారం రాత్రి ఆమె ఇంటికి తాళం వేసి ఆమె తల్లి గారి ఇంటికి వెళ్లగా, మర్నాడు సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం లేదని, ఇంట్లో వెళ్లి చూసేసరికి సామాన్లు చిందరవందరగా పడి ఉండగా, బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న బంగారం, వెండి, నగదు దొంగతనానికి గురైనట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# పెద్దపులి సంచారం పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మోత్కరావుపేట (చందుర్తి తుర్తి )అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, అటవీ ప్రాంతంలో పెద్దపులి పాదముద్రాలను అటవీ శాఖ అధికారులు గుర్తించి ప్రభుత్వ విప్ కు వివరాలను తెలిపారు,పెద్దపల్లి,జన్నారం అడవుల నుండి బయలుదేరి యాదాద్రి భువనగిరి అడవులు మీదిగా తిరుగుతూ ప్రస్తుతం చందుర్తి మోత్కూరావుపేట అటవీ ప్రాంతంలో పాదముద్రాల గుర్తించినట్లు విప్ కు అటవీశాఖ అధికారులు తెలిపారు.. పెద్దపులి ఆనవాళ్లను గుర్తించేందుకు పూణే నుండి ప్రత్యేక బృందాలు రావడం జరిగిందనీపెద్దపులి వేటగాళ్ల పెట్టిన ఉచ్చులని కూడా తొలగించుకుంటూ పెద్దపులినీ సురక్షితంగా ఉంచడం కోసం రెస్క్యూ సిబ్బంది పని చేస్తున్నారని విప్ కు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మోత్కూరావుపేట నుండి చందుర్తి అటవీ ప్రాంతం రోడ్డు గుండా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు...స్థానిక ప్రజల్లో భయం నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అటవీ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు..గ్రామస్తుల భద్రత దృష్ట్యా సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. పులుల సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలన్నారు, పెద్దపులి సంచారం ఆనవాళ్లు కనపడితే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**-బావుసాయిపేట ఎల్లమ్మ సిద్ధోగంలో ప్రత్యేక పూజలు**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ సిద్ధోగం జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ప్రజలిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు



సాగుతుందన్నారు.ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేసుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,సర్పంచ్ యాస్మిన్ పాషా,నాయకులు చేపూరి గంగాధర్, నందు గౌడ్,రుక్మిణీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరింది..

నాగారం చేరిన గోదావరి జలాలు

ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ నాగభూషణం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

గోదారమ్మా పరవళ్లు తొక్కుతూ గ్రామానికి రావడంతో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని సర్పంచ్ అప్పాల నాగభూషణం ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలోని పెద్ద చెరువులోకి మల్కపేట ప్రాజెక్టు నుండి గోదావరి జలాలు విడుదల చేయడంతో వచ్చి చేరాయి. ఈ సందర్భంగా సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ.. మెట్ట ప్రాంతమైన నాగారం గ్రామానికి ఎల్లంపల్లి ఎత్తి పోతల ద్వారా నీటి మల్కాపేట ప్రాజెక్టు తరలించి, కుడి కాల్వ నుంచి 5 ఆర్ కాల్వ ద్వారా చెరువులోకి నీరు రావడంతో మెట్ట ప్రాంతా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ నీటి విడుదల చేయడం వల్ల ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని, నీటి విడుదలకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రిజర్వాయర్ నుండి పెద్ద చెరువు లోకి నీటిని తీసుకు రావడంలో సఫలీకృతుడైన సర్పంచ్ నాగభూ షణం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదట గ్రామానికి వచ్చిన గోదారమ్మకు సర్పంచ్ నాగభూషణం ప్రత్యేక పూజలు చేసి ఆహ్వానించారు. కార్య క్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**- స్వామివారిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయం భీమేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 60వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. అమ్మవారికి బోనం సమర్పించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## భీమేశ్వర స్వామికి క్రిస్టియన్ కౌన్సిలర్ దంపతుల కోడె మొక్కుల చెల్లింపు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ మూడోవార్డు కౌన్సిలర్ గుడిసె సంతోషి కరుణాకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. కౌన్సిలర్‌గా విజయం సాధిస్తే స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకుంటామని గతంలో మొక్కు పెట్టుకున్న వారు ఆ మొక్కును తీర్చుకున్నారు. క్రిస్టియన్ మతానికి చెందిన వారు అయినప్పటికీ, భక్తి శ్రద్ధలతో కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం పట్టివేత

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పోలీసులు సోమవారం నిర్వహించిన తనిఖీలలో అక్రమంగా రవాణా చేస్తున్న, నిల్వ చేసిన మద్యంను పట్టుకున్నట్లు పట్టణ సీఐ తెలిపారు. మొత్తం 120.4లీటర్ల మద్యం పట్టుబడగా, వాటి విలువ సుమారు రూ.54,589 ఉంటుందని తెలిపారు. అక్రమంగా నిల్వ, రవాణా చేసిన శాస్త్రి నగర్‌కు చెందిన కోల మారుతి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రుద్రంగి ప్రభాతవార్త:



వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి.బీఆర్ఎస్ నాయకులతో కలసి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మర్రిపెల్లి బ్రహ్మం, ఇటీవలఅనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని నాయకులతో కలిసి వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి. బీఆర్ఎస్ నాయకులతోకలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు గంగం మహేష్ రెడ్డి,దుబ్బ రవి, ఉప్పులూటీ గణేష్, అల్లూరి గంగారెడ్డి, కోడిగంటి శ్యామ్, బోయినీ నాగరాజు, జగన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట అంగన్వాడి కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు, సర్పంచ్ అవారి రమేష్ చిన్నారులకు అక్షరభ్యాసాన్ని చేయించారు, ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి పథకం కింద అనేక సౌకర్యాలను కల్పిస్తుందన్నారు.అనంతరం ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యేల్ల దశరథం, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మంజుల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పల్లిమక్తలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పల్లిమక్త గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ జిన్నా అనుష తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నిరుద్యోగులకు,భూమి లేని నిరుపేదలకు ఉపాధి పొందడానికి మెండుగా అవకాశాలు ఉంటాయన్నారు. ఈ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున ఎండ తీవ్రత నుండి జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,ఉపసర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్, ఉపాధి కూలీలు ఉన్నారు.



# పసికందు హత్య దుర్మార్గులను ఉరితీయాలి

పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య

విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ కుమార్

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబాన్ని దుర్భాలాడుతూ, విచక్షణ రహితంగా కొట్టి లోకం చూడని చిన్న పసికందును చంపిన దుర్మార్గులను ఉరితీయాలని పెద్దపెల్లి జిల్లా జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య, విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబంపై దాడి హత్యను ఖండిస్తున్నామని అన్నారు.అలగే కుల వివక్షత చూపుతూ, విచక్షణ రహితంగా కుటుంబాన్ని కొట్టి గుడి లో నుంచి నెట్టేసి అవమానించడమే కాకుండా ఆడబిడ్డ చేతుల్లో ఉన్న చిన్న పసికందును కనీసం లోకం చూడని పసిబిడ్డ అని చూడకుండా మానవత్వం మరిచి అగ్రకుల అహంకారంతో దుర్మార్గంగా కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా రజక సంఘం విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్, పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, సంయుక్త కొత్తపెల్లి రాయమల్లు, రామగిరి మండల అధ్యక్షులు ధర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మయ్య, కార్యదర్శి బండి మొండయ్య, రత్నాపూర్ వార్డ్ మెంబర్ పున్నం మనితేజ, అల్వాల రాజు, కొల్లూరి రాములు, కొదురుపాక భీమయ్య, దురిశెట్టి రవి, ధర్మల భూమయ్య, ధర్మల శీను, బండి ఓదెలు, దురిశెట్టి విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

### -సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేంధర్ రెడ్డితో పాటు కౌన్సిలర్లను యూనియన్ సభ్యులు శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం యూనియన్ నాయకులు మున్సిపల్ పాలకవర్గానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సబ్బులు, నూనెలు, దుస్తులు కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పని చేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్ట్ జాబితాలో విలీనం చేయాలని, ఇటీవల తీసుకున్న ఆరుగురు కార్మికులను కూడా కాంట్రాక్ట్ పద్ధతిలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహాదారుడు చింతల గోవింద్, గౌరవాధ్యక్షుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్‌తో పాటు యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, జంపయ్య, అనిల్, రాజయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ చైర్మెన్ వొడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి ఉత్తమ మున్సిపల్ అవార్డు ను పొందేలా మంథని అభివృద్ధి పథంలోకి మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు తీసుక వెళ్తామని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ అన్నారు.సొమవారం మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో నూతన పాలక వర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రజల ఆశీస్సులతో మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో తాము చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యామని మంత్రి సహకారంతో మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. దీనికి పట్టణంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామడుగు మారుతి మంథని పురపాలక చరిత్ర ను విశ్లేషించారు.ఈ క్రమములో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న అనేక ప్రాజెక్ట్సుల ప్రగతి సఫలీకృతమయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తామంతా చైర్మన్ శ్రీనివాస్ నేతృత్వం లో ముందడుగు వేస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్స్ కుర్ర లింగయ్య, మారుపాక నిహారిక, యెల్లంకి వంశీధర్, మద్దికట్ల స్రవంతి రమేష్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, వేముల లక్ష్మీ సమ్మయ్య లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు సీతామాలక్షి మ్ర తాటి బుచ్చయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

## పసిపాప మృతి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

కొవ్వతుల ర్యాలీతో నివాళి

**మంథని ప్రభాతవార్త;** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజకులు, మహిళల పై దాడి చేసి 2 నెలల పసిపాప ను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధితు కుటుంబానికి న్యాయం చేయాలని మంథని లోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు బీసీ సంఘాలు రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ ఘటనను ఖండిస్తూ పట్టణంలోని నిరసన ర్యాలీ సోమవారం రాత్రి నిర్వహించి అంబేద్కర్ చౌక్ లో చిన్నారి మృతి కొవ్వతులతో నివాళులర్పించారు.ఈనెల 19వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజకులు దేవాలయాలంలో దర్శనానికి వెళుతుంటే అపడంతో, గణేష్ అనే రజకుడు మేము ఎందుకు వెళ్ళదని అని అడిగినందుకు అక్కడే ఉన్న నలుగురు రజక మహిళలపై



సర్పంచ్ ఆదేశానుసారంతో శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి వారు విచక్షణారహితంగా దాడి చేసి రెండు నెలల పసిపాపను కాళ్లతో తన్ని చంపారని ఆరోపించారు. రజక మహిళల పై దాడి చేయడం తోపాటు పసిపాప చంపిన వారిపై పోలీసులు కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో నిరక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణను స్పందించి బాధితులకు న్యాయం చేస్తూ చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సిపిఎం, బీజేపీ, బీసీ సంఘాల, ప్రజా, రజక సంఘాల నేతలు తగరం శంకర్ లాల్, ఏగోళపు శంకర్ గౌడ్, బూడిద గణేష్, పెండ్యాల రాం కుమార్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, ఆర్ల సందీప్, వేల్పుల గట్టయ్య, ఆరెపల్లి కుమార్, సబ్బని సంతోష్, గొబ్బూరి వంశీ, వీరబోయి రాజేందర్, చిలువేరి సతీష్, కొండేల మారుతి, మంథని లక్ష్మణ్, మోదుకు పురం విజయ్ కుమార్, సిరికొండ నాగన్న, మంథని రజక సంఘం నేతలు పోతరాజు సమయ్య, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, బాపు, సాయి, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి బాపు పాల్గొన్నారు.




## సీఎం కప్ కరాటే పోటీలలో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రాంతానికి చెందిన జె.కె.ఏ షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలు ఫిబ్రవరి 21 నుండి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన పోటీలో మంథని జె.కె.ఏ షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్ కోంఢ్ర నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. పోటీలలో తమ ప్రతిభను చాటుతూ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా బొడ్డేళ్ల ఇంద్రాణి సీనియర్ 55 కిలోల కుమితే విభాగంలో సిల్వర్ మెడల్ సాధించగా, డుల్గచ్ దేవాన్ష్ జూనియర్ 61 కిలోల కుమితే విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం రూ.15,000 నగదు బహుమతిని ప్రకటించింది.ఈ విజయంపై జె.కె.ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్‌తో పాటు పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ క్రీడాకారులను అభినందించారు.మంథని ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బోయినిపేట అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండి

### -కౌన్సిలర్ శ్రీలత క్రాంతి కుమార్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బోయినిపేట అభివృద్ధికి మున్సిపల్ అధికారులతో పాటు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి కుమార్ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ సిబ్బంది ఆమె సొంత ఖర్చులతో స్వీట్స్ పంపిణి చేశారు. మున్సిపల్ సిబ్బంది అందరికి శ్రీలత క్రాంతి కుమార్ దంపతులు కలిసి స్వీట్ బాక్స్ లను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా బోయిన్ పేట్ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా బోయినిపేట పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పుట్టినరోజు కార్యక్రమాన్ని విద్యార్థుల సమక్షంలో తాము ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అంతేగాకుండా మున్సిపల్ కౌన్సిలర్ కు ప్రభుత్వ పరంగా వచ్చే వేతనాన్ని బోయిన్ పేట పరిధిలోని ఒక నిరుపేద కుటుంబానికి అందించనున్నట్లు ఆమె తెలిపారు. 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని పట్టణ ప్రజలు హర్షిస్తున్నారు.

# బేబీ మౌనిక హంతకులను కఠినంగా శిక్షించాలి

## బీసీ, ఎస్సీ, ఎస్టీ జె ఏ సి నాయకుల డిమాండ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందు బేబీ మౌనిక హత్య ఘటనలో నిందితులను కఠినంగా శిక్షి ంచాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బేబీ మౌనికకు న్యాయం చేయాలని కోరుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాప ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పసికందు హత్య జరిగినప్పటికీ నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం బాధాకరమన్నారు. నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో కూడా కులం పేరుతో కుటుంబాన్ని చిత్రహింసలకు గురిచేయడం, పాపను హత్య చేయడం వారి అహంకారానికి నిదర్శనమని వారు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాష్ట్ర నాయకులు దుబ్బాక శివ, నాయకులు కమ్మ కొమురయ్య, నర్సాపురం రవీందర్, గంగాధర నరేష్, బాలే అశోక్, కలకోట సత్యం, సొతాల తిరుపతి, సిరికొండ తిరుపతి, కోమల జలంధర్, గంగాధర్ మధుసూదన్, బొండ్ల నాగరాజు, కరుణాకర్, లక్ష్మణ్, రత్నం, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

### -మండల విద్యాధికారిని సీతాలక్ష్మి

ధర్మపురి, ప్రభాతవార్త:



బడి ఈడు పిల్లలు తప్పకుండా బడికి వచ్చేలా కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ధర్మపురి మండల విద్యాధికారిని సీతా లక్ష్మి ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని దొంతాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆట వస్తువులతో పాటు వివిధ రకాల సామాగ్రి, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్య అర్హత కలిగిన వారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల స్వరూప, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ గూండాగిరికి గుణపాఠం తప్పదు

### బిజెపి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

**జూలపల్లి, ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో గూండా గిరి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం జూలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించిన బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విపక్షాలపై అరాచకాలు పెరిగిపోయాయని దాడులతో గూండాగిరి చేస్తే ప్రజలు సహించబోరని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం కోల్పోయినందునే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజాన్ని నమ్ముకుంటుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు, గుండాగిరికి చోటు లేదని, వీటిని నమ్ముకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. బీజేపీ కార్యకర్తల జోలికి వస్తే కాంగ్రెస్ కు చుక్కలు చూపించడం ఖాయమన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి వాటిని నెరవేర్చే దిశగా పాలన కొనసాగించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదని రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పే తీరుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, నగునూరి సురేష్, నిట్టు అంజయ్య, మల్లెత్తుల అంజి యాదవ్, కొమ్ము ఐలయ్య, దాడి రవీందర్, దేవసాని శ్రీనివాస్, గద్దం తిరుపతి రెడ్డి, గుంటి అశోక్, నాగుల శ్రీనివాస్, ముత్యాల వేణు, మోహన్ రెడ్డి, మెరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఛలో సెక్రటేరియట్

### ఆర్టీసీ కార్మికులు సిద్ధం

**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా రవాణా భవిష్యత్తు, ఆర్థిక స్థిరత్వం, ఉద్యోగుల హక్కుల అంశాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ విడుదల చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం నుండి సరైన స్పందన రాకపోవడంతో ఛలో సెక్రటేరియట్ పిలుపు ఇచ్చి కార్మికులే స్వచ్ఛందంగా ముందుకు వెళ్లనున్నట్లు తెలుస్తుంది.

### విలీనం శాశ్వత పరిష్కారమా?

ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేస్తే సంస్థకు ఆర్థిక భద్రత కలుగుతుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం సంస్థ ఆదాయ, వ్యయాల మధ్య వ్యత్యాసం పెరుగుతున్న నేపథ్యంలో వేతనాలు, పెన్షన్లు, నిర్వహణ ఖర్చులపై ఒత్తిడి పెరిగిందని వారు చెబుతున్నారు. పూర్తిగా ప్రభుత్వ అధీనంలో ఉంటే బడ్జెట్ కేటాయింపులు నేరుగా లభిస్తాయని, అప్పుల భారాన్ని తగ్గించుకోవచ్చని భావిస్తున్నారు. మహాలక్ష్మి ్మ పథకం కింద మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం వల్ల సామాజిక ప్రయోజనం ఉన్నప్పటికీ, సంస్థ ఆదాయంపై ప్రభావం పడిందనే చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. విలీనంతో రీయింబర్స్‌మెంట్ సమస్యలు, ఆర్థిక లోటు వంటి అంశాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కార్మికులు నమ్ముతున్నారు

### వేతన సవరణలపై ఆశలు :

పే రివిజన్ కమిషన్ అమలు విషయంలో కూడా కార్మికుల్లో అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులకు అమలైన పీఆర్సీ తరహాలో ఆర్టీసీ సిబ్బందికి కూడా వేతన సవరణలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు. పెరిగిన ద్రవ్యోల్బణం, జీవన వ్యయం నేపథ్యంలో ప్రస్తుత వేతనాలు సరిపోవడం లేదని పేర్కొంటున్నారు. పీఆర్సీ విడుదలతో వేతన సమానత్వం వస్తుందని, సేవా భద్రత పెరుగుతుందని కార్మికులు భావిస్తున్నారు. దీంతో యువతలో కూడా ఆర్టీసీపై ఆకర్షణ పెరిగి ఖాళీల భర్తీ సులభమవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలి :

పర్యావరణ పరిరక్షణ, ఇంధన వ్యయ నియంత్రణ దృష్ట్యా ఎలక్ట్రిక్ బస్సుల ప్రాధాన్యం పెరుగుతోంది. అయితే ఈ బస్సులను ప్రైవేట్ సంస్థల కాకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆధీనంలోనే వాహనాలు ఉంటే నిర్వహణ, సేవా ప్రమాణాలు మెరుగుపడతాయని, ఉద్యోగ భద్రత కూడా ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో ఎలెక్ట్రిక్ బస్సులు దీర్ఘకాలికంగా లాభదాయకమని నిపుణులు సూచిస్తున్నారు.

### సెక్రటేరియట్ వైపు అడుగులు :

రాష్ట్ర పరిపాలనకు కేంద్రంగా ఉన్న తెలంగాణ సెక్రటేరియట్ వద్దకు చేరుకుని వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్మికులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ఎలాంటి అధికారిక సంఘాల ఆధ్వర్యంలో కాకుండా స్వచ్ఛందంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. కార్మికులు స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు వినికిడి. విలీనం, పీఆర్సీ, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు అంశాలపై స్పష్టత లేకపోతే ఆందోళనలు కొనసాగుతాయని చెప్తున్నారు. ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, రుణ పునర్వ్యవస్థీకరణ, నిర్వహణ సంస్కరణలు వంటి చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుంది? విలీనం, పీఆర్సీ, ఎలక్ట్రిక్ బస్సుల అంశాల్లో స్పష్టత ఎప్పుడు వస్తుంది? అన్నది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారినట్లు సమాచారం....

# ధర్మపురి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త:




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 90 మందికి కంటి పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 35 మంది కంటి శుక్లాల (క్యాటరాక్ట్) శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారని చెప్పారు. శస్త్రచికిత్సకు ఎంపికైన వారిని ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఆపరేషన్‌కు వెళ్లే రోగులు మరియు వారి సహాయకులకు ఉచిత బస్సు, భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆపరేషన్ అనంతరం తిరిగి ఇంటి వద్ద దించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నరహరి, క్లబ్ సభ్యులు, వైద్య బృందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నిజామాబాదు ఎంపీ అరవింద్‌ను కలిసిన నూతన కౌన్సిలర్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల నియోజకవర్గ జగిత్యాల, రాయికల్ పట్టణ కౌన్సిలర్లు సోమవారం నిజామాబాద్ ఎంపీ దర్మపురి అరవింద్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి తో కలిసి హైదరాబాద్‌లో వారి నివాసంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, కొక్కు అనిత, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, గట్టి పెల్లి జ్ఞానేశ్వర్, కునారపు మానస భూమేశ్, తోపారపు ప్రశాంతి సురేశ్, పుర్రె శ్రీధర్, వేముల మోనిక రాము తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చిన్ననాన్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో సర్పంచ్ చిన్నాన్న కనికి రెడ్డి బాపు ఇటీవల గుండెపోటుతో మరణిం చడంతో మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదా ర్చిన గంట రాములు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు జెడ్పీటీసీ వెంట గోపరపల్లి సర్పంచ్ రవి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు రమేష్ కుటుంబ సభ్యులు మృతుని భార్య, కుమారుడు, కూతురు, అల్లుడు ఉన్నారు.

# మావోయిస్టు ఉద్యమానికి ఇంకా 35 రోజుల గడువు..

- ఉద్యమానికి ఇక సెలవా..? కొత్త ఊపిరి పోసుకుంటారా..?
- దేవోజీ లొంగుబాటుతో.. సర్వత్ర అనుమానాలు..





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఒకనాడు పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంతో పాటు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇతర పలు రాష్ట్రాలలో నాటి భూస్వామ్య వ్యవస్థ దోపిడిని అరికట్టడానికి అణగారిన, తాడిత, పీడిత ప్రజల కోసం అనాటి పరిస్థితులకు అనుగుణంగా నాటి నుండి నేటి వరకు ఎరుపెక్కిన ఎర్రజెండ ఉద్యమాలు ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి పార్టీ పంతాను మార్చుకోకపోవడంతో గత 10ఏళ్లుగా అనేక ఆటుపోట్లకు ఎదురైన మావోయిస్టు ఉద్యమం తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో సైతం పార్టీలో కొత్త రిక్రూట్‌మెంట్ లేక ఇన్‌ఫార్మర్ల సంఖ్య అధికం కావడం శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ ఛానల్ ద్వారా ఉద్యమం దండకారణ్యంలో పటిష్టంగా ఉన్నప్పటికి వారి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ మావోయిస్టు పార్టీ దాని అనుబంధ పార్టీల వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్న కోణంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గత 12సంవత్సరాలుగా దేశంలోని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఆ ప్రభుత్వాలతో కలిసి మావోయిస్టు ఉద్యమాన్ని కుకటివేళ్లతో పీకివేయాలన్న సంకల్పంతో జనవరి 1 2024న ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు పార్టీ వరుస ఎన్‌కౌంటర్‌లతో అధినేతల లొంగుబాట్లతో అతలాకుతలమైపోయి, చెట్టుకోకరు.. పుట్టకోకరుగా మిగిలిపోయి మావోయిస్టు కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీల మధ్యన కోరియర్ వ్యవస్థ దెబ్బతిని ఎక్కడిక్కడ వారి కార్యకలాపాలు స్థంబించిపోయాయి. ప్రస్తుతం జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్‌లు కీలకనేతల లొంగుబాట్లు మావోయిస్టు పార్టీ ఉద్యమప్రస్థానం ముగింపుదశకు చేరిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పేర్కొనడం గమనార్హం. 2026 మార్చి 31నాటికి మావోయిస్టు ఉద్యమాన్ని దేశంలో ఎక్కడ లేకుండా కుకటి వేళ్లతో పీకివేస్తున్నామని ఇప్పుడు వెనువెంటనే ఆపరేషన్ కగార్ 2 ప్రారంభించడం జరిగిందని అమిత్‌షా ప్రకటించిన 48గంటలలోపే చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న తొమ్మిది కర్రగుట్టలలో ఏడోవ గుట్టపై నాలుగు రోజుల క్రితం ఎదురుకాల్పులు జరిగాయని ఐదుగురు మావోయిస్టులు మృత్యువాత పడ్డారని మావోయిస్టు అధినేతలు పోలీసుల వలయంలో చిక్కుకున్నారని సామాజిక మాద్యమాల్లో వార్తలు చక్కర్లు కొట్టడంతో మావోయిస్టు పార్టీ సానుభూతి పరులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావివర్గాలు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురైయ్యారు. మావోయిస్టు ఉద్యమం సుదీర్ఘ పోరటానికి ఆనాడు 2021లో ఆర్కే అలియాస్ అక్కిరాజు రామకృష్ణ ఎన్‌కౌంటర్‌లో అసువులు బాయడంతో ఆ పార్టీ ఉద్యమం బీటలు పారుతూ వచ్చింది. ఇటీవల జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు ఒకటోవ ప్లాటూన్ కమాండర్ హెడ్మా, నంబాల కేశవరావులాంటి కీలకనేతలతో మరికొంత మంది కీలకనేతలు ఎన్‌కౌంటర్‌లో హతమవడం, ఇదే తరుణంలో చత్తీస్‌ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్లకు వారిపై ఉన్న కేసులు ఎత్తివేసి జీవనోపాది కల్పిస్తామని వారు ప్రకటించడంతో నాలుగు రాష్ట్రాల పరిధిలో సుమారు రెండు వేల మంది వరకు లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల ఎదుట మల్లోజుల వేణుగోపాల్‌రావు, ఆశన్న, కంకణాల రాజిరెడ్డిలు లొంగిపోగా, రెండు రోజుల క్రితమే మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు జగిత్యాల జిల్లా వాసి తిప్పరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ పోలీసుల ముందు లొంగిపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా మావోయిస్టు కేంద్ర కమిటీ చీఫ్ ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి వీదేశాలు వెళ్లాడా..? దేశంలోనే వయోభారంతో రహస్యంగా జీవిస్తున్నాడా..? అన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర కమిటీ మావోయిస్టు కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఆయన పార్టీలోనే కొనసాగుతున్నట్లు ఆయన, ఆయనతో పాటు ఉన్న మరో 45మంది ఉన్నట్లు ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. మావోయిస్టు నేత దామోదర్ ఇటీవల ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అటవి ప్రాంతంలో సంచరించినట్లు పోలీసులకు పక్కా సమాచారం అందడంతో ములుగు అభయారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. నక్సలిజాన్ని అంతం చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ 2తో 31లోపు మావోయిస్టు నక్సలిజాన్ని అంతం చేస్తామని దాని అనంతరం దేశంలో ఉన్న చొరబాటుదారులను ఏరివేస్తామని రెండు రోజుల క్రితం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెల్లడించడం గమనార్హం. మావోయిస్టు ఉద్యమం మార్చి31తో ప్రస్థానం ముగుస్తుందా..? తుపాకి గొట్టంద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న ఎర్రజెండా ఉద్యమం పంతాలో కొత్త ఊపిరి పోసుకుంటుందా...? దేశంలోని 16రాష్ట్రాలలో ఉద్యమం ముగుస్తుందా..? బక్కచిక్కిన ఈ ఉద్యమం ఉసురుమంటుందా..? బరితెగించి ముందుకుపోతుందా..? ఎదురుచూడవల్సిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్ 2 ప్రారంభించడం, మావోయిస్టులు లొంగిపోవడానికి 35రోజులు ఉండడం అందరు లొంగిపోతారా..? ఇంకొంత మంది మిగిలిపోతారా...? మావోయిస్టు సానుభూతిపరులు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాల అధికార యంత్రాంగానికి అనుమానస్పదకంగానే ఉంది. అందరం వేచి చూడవల్సిందే. ఇది ఇలా ఉండగా కర్రెగుట్టల్లో బడే దామోదర్, కేంద్ర కమిటీ సభ్యుడు మిసిర్ బేస్ లక్ష్యంగా భద్రత బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. అటు జెల్ల, తడపాల, డోలి అటవి ప్రాంతాల్లో మావోయిస్టుల రహస్య బంకర్లను కోబ్రా దళాలు ధ్వంసం చేస్తు వస్తున్నాయని, మందుపాతరలను బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్ నిర్వీర్యం చేస్తున్నట్లు గమనార్హం.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

**-డీఆర్‌ఎస్‌సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డీఆర్‌ఎస్‌సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్‌ఓను సూచించారు. కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్స్ తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్ అండ్ బి శాఖ సమీక్ష జరిపింది. జగిత్యాల–పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు



తెలిపారు. రాయపట్నం–కోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లి–రంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు. .జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పొగజూరుతున్న కార్మికులు

- కట్టెల పొయ్యిపైనే వంట.. నిర్వాహకులకు తంటా!
- పెరిగిన నిత్యావసరాలు, గుడ్ల ధరలతో నిర్వాహకుల బేజారు
- ప్రతీ పాఠశాలలోబయోగ్యాస్ ఏర్పాటు చేయాలి

**ప్రభాతవార్త కోనరావుపేట:**



ప్రభుత్వం అందిస్తున్న మధ్యా హ్నా భోజన పథకానికి పొగ కష్టాలు వచ్చి పడ్డాయి. జిల్లాలోని మెజారిటీ ప్రభు త్వ పాఠశాలల్లో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు లేకపో వడంతో నిర్వాహ కులు, విద్యా ర్థులు అవస్థలు పడుతున్నారు. మండ లంలోని 28 గ్రామపం చాయతీల్లో 57 పాఠశాలలు ఉన్నాయి. సుమారు 6 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మహిళ సమైక్య సంఘం సభ్యులు మధ్యాహ్నా భోజన నిర్వాహకులు భోజనం వండి పెడుతున్నారు. ప్రభుత్వం కేవలం సన్నబియ్యం మాత్రమే సరఫరా చేస్తోంది. కూరగాయలు, నూనె, పప్పులతో గ్యాస్ ఖర్చు కూడా నిర్వాహకులే భరించాల్సి వస్తోంది.

### ఆరోగ్య సమస్యలు ఆర్థిక భారం

పాఠశాలల్లో వంట చేయడానికి కట్టెల పొయ్యి వాడటం వల్ల నిర్వాహకులకు ఊపిరితి త్తుల సమస్యలు వస్తున్నాయని, వంట చేసేట ప్పుడు పొగ వల్ల విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వింటాల్ కట్టెలకు రూ.700 నుంచి రూ.750 ఖర్చవుతోందని, ఇది తమకు భారంగా మారిం దని నిర్వాహకులు పేర్కొంటున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.6.78, కాగా 6 నుంచి 8వ తరగతి వరకు ఒక్కో విద్యా ర్థికి రూ.10.17 ప్రభుత్వం ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లిస్తుంది. కోడిగుడ్డు కోసం అదనంగా రూ.6 ప్రభుత్వం ఇస్తుంది. 9, 10 తరగతుల వారికి కోడిగుడ్డుతో కలిపి ఒక్కో విద్యార్థికి రూ.19.17 ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తుంది. ఈ ఏజెన్సీలకు మధ్యా హ్నాభోజనం కోసం ఇచ్చే డబ్బుల్లోనే ఫ్యూయల్ కోసం కూడా వినియోగించాల్సి రావడంతో నిర్వా హకులు కట్టెల పొయ్యినే ఆశ్రయిస్తున్నారు. కట్టె ల పొయ్యి మీద చేయడం వల్ల మంట ఎక్కు వ, తక్కువ అవ్వడం వల్ల వంట కూడా ఒక్కో సారి రుచిగా రావడం లేదని చెబుతున్నారు.

### బయోగ్యాస్ పరిష్కారం

ఎల్పీజీ కనెక్షన్ కోసం అడిగితే పాఠశాల పేరు మీద కాకుండా సొంతంగా తీసుకోవాలని అధికా రులు చెబుతున్నారని నిర్వాహకులు అంటు న్నారు. అయితే వ్యక్తిగతంగా తీసుకుందామను కున్నా కూడా డొమెస్టిక్ కనెక్షన్పై సరిపడా సిలిండర్లు రావని, ఒకవేళ వచ్చినా కూడా ప్రభుత్వం అందిస్తున్న బిల్లులు సరిపోవని నిర్వా హకులు వాపోతున్నారు. ప్రతిరోజు వందల మంది విద్యార్థులకు వంట చేయాల్సి రావటం వలన ప్రతి స్కూల్కు బయో గ్యాస్ ఏర్పాటు చేస్తే సులభంగా ఉంటుంది. అలాగే భద్రత కూడా ఉంటుందని నిర్వాహకులు చెబుతు న్నారు. గతంలో ప్రభుత్వం కూడా బయోగ్యాస్ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేశారు కానీ ఏర్పాటు చేయలేదు.

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**-ఎంఈఓ మురళి**

గతంలో ఎల్పిజి గ్యాస్ అందజేశామని కానీ మధ్యాహ్నా భవనం నిర్వహణకు భారంగా మారిందని ఇప్పుడు వాడడం లేదు బయోగ్యాస్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు .

# పెద్దపల్లి జిల్లా కోర్టులో అన్నదానం

**మానవత్వంతో ముందుకు రావాలి**

**న్యాయమూర్తి సునీత కుంచాల**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి తన పెళ్లిరోజు సందర్భంగా సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ.. వివిధ కేసుల నిమిత్తం మారుమూల ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారుల ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. ప్రతి సోమవారం స్వచ్ఛంద సంస్థలు లేదా మానవత్వంతో ఎవరైనా ముందుకు వచ్చి అన్నదానం చేయవచ్చని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోక్సో న్యాయమూర్తి స్వప్న రాణి, సీనియర్ జడ్జ్ భవాని, జూనియర్ జడ్జి మంజుల, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.ఎస్. మూర్తి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కోటగిరి వాసు, నాయకులు రెడ్డి నరసింగం, బొంకూరి బాబ్జి, కోర్టు సూపర్డెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం డొంకెన రవి చేసిన ఈ కృషిని పలువురు అభినందించారు.



# అగ్రవర్ణ పేదలను ఇబ్బందులు పెడుతున్నారు

**ఢిల్లీ ధర్నాలో ఓసి జేఏసీ జిల్లా కన్వీనర్ రాజన్న**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



దేశంలో అగ్రవర్ణాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక అన్యాయాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న డిమాండ్ చేశారు.ఓసీ సంక్షేమ సంఘాల ఐక్యవేదిక,న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద సోమవారం మహా ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో రాజన్న, సిహెచ్ వెంకట ప్రభాకర్ రావులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లకు పైగా గడిచినా ఓసి వర్గాలు అనేక రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో సరైన అవకాశాలు లేక ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఓసి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. ఈ రిజర్వేషన్లు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, వాస్తవంగా ఓసి యువతకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వ సూత్రాలను అమలు చేయకుండా ప్రభుత్వాలు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాజన్న ప్రభాకర్ రావులు ఆరోపించారు.ఓసి వర్గాల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, రాబోయే కాలంలో ఈ అంశాన్ని ప్రజా ఉద్యమంగా తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, యువత, ఉద్యోగార్థులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో జాతీయ ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, బద్దురి వెంకటేశ్వర్ రెడ్డి,జగిత్యాల జిల్లా ఓసి ప్రతినిధులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, బద్దం నారాయణ రెడ్డి, సిరిసిల్ల వేణు, కటకం చంద్రమోళి, తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఓసి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కాచవరంలో కోళ్ల పందాల స్థావరం పై దాడి

**మధిర(ఎర్రుపాలెం) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామం కాచవరం లో కోళ్ల పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై సోమవారం ఎర్రుపాలెం ఎస్సై ఎం. రమేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఆంధ్ర సరిహద్దు ఎక్కువగా ఉన్న కాచవరం గ్రామ శివారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముర్సుమల్లి గ్రామాల మధ్య నరసింహుల తండా మామిడి తోటలో మైలవరం గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి ఆధ్వర్యంలో కోళ్ల పందాలను నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై సిబ్బందితో ఆ ప్రాంతానికి చేరుకొని ఆటలో పాల్గొన్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని అక్కడ ఉన్న 30 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

# నూక పెల్లి డబల్ బెడ్ రూమ్ లలో మోలిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖ రాసిన**

**మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ రఘు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నూక పెల్లి డబల్ బెడ్ రూమ్ లలో మోలిక వసతులు కల్పించాలనీజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ రఘు లేఖ రాశారు.ఈ సందర్భంగా జయ శ్రీ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో నివసించే బడుగు, బలహీన వర్గాల వారి కొరకు సొంతింటి కలను నిజం చేయడానికి డబుల్ బెడ్రూం ఇంటి నిర్మాణాలను నూకపెల్లిలో నిర్మించి నిరుపేద వర్గాల వారికి ఇండ్ల కేటాయింపు జరిగి దాదాపు “3 సంవత్సరాలు “ అవుతున్న అక్కడ “4520“ ఇండ్ల నిర్మాణం చేయగా దాదాపు “4360 ఖిఇండ్లను కేటాయించగా ఇంకా కేవలం“ 160 “ ఇండ్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిసింది. ఈ 4360 ఇండ్లకు సంబందించి లబ్దిదారులందరు డిసెంబర్ 31 “ 2025 లోపల ప్రతి ఒక్కరు. ఇండ్లలో నివాసం ఉండాలని మీరు ఆదేశాలు జారీచేయగా, భయపడి కొంత మంది లబ్దిదారులు వెళ్ళడం జరిగింది. కాని అక్కడ నివసించే ప్రతి ఒక్కరు ఉపాది నిమిత్తం జగిత్యాల పట్టణానికి రావల్సిన పరిస్థితి పిల్లలు స్కూలు, కాలేజీల కొరకు,పెద్దలు పని కొరకు ఏఅవసరా నికైనా జగిత్యాల పట్టణానికి రావాల్సిన పరిస్థితి.

# ప్రధానమంత్రి ఉజ్వల సిలిండర్ల పంపిణీ

**చందుర్తి ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన సిలిండర్లను అర్హులైన లబ్ధిదారులకు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ సోమవారం పంపిణీ చేశారు, ఈ పథకం కింద 50 సిలిండర్లు మంజూరు కాగా వాటిని పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మార్త సత్తయ్య నాయకులు తిరుపతి,సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు అందజేయాలి

**సీఎం రేవంత్ రెడ్డి కే లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలకు పంపిణీకి బదులుగా నగదు బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారుతెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చేప పిల్లల పంపిణి పథకం లక్ష్యం నెరవేరడం లేదని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సకాలంలో విత్తన పంపిణీ జరగకపోవడం,సరఫరా చేస్తున్న చేప పిల్లల పరిమాణం చిన్నదిగా ఉండటంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.సాధారణంగా ఆగష్టు సెప్టెంబర్ నెలల్లోనే చెరువుల్లో చేప పిల్లలను వదలాల్సి ఉండగా,టెండర్ల నిర్వహణలో జరుగుతున్న జాప్యం వల్ల పంపిణీ అస్తవ్యస్తంగా మారిందని ఆయన విమర్శించారు.

# సీఎం కప్ క్రీడల్లో విద్యార్థుల విజయకేతనం

**ఐదు పతకాలతో సత్తా చాటిన క్రీడాకారులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి సీఎం కప్ వుషు మరియు కిక్ బాక్సింగ్ పోటీల్లో గోదావరిఖని ప్రాంత విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. ఈ నెల 20 నుండి 22 వరకు నిర్వహించిన ఈ పోటీల్లో వుషు సాండా 60 కేజీల విభాగంలో శ్రావ్యంజాలి బంగారు పతకం సాధించగా, సిరి చందన కాంస్య పతకం గెలుచుకున్నారు. అదేవిధంగా కిక్ బాక్సింగ్‌లో యమ్. అనన్య (o65 కేజీలు) వెండి పతకం, జి. శ్రవ్య (60 కేజీలు) కాంస్య పతకం, మరియు ఇ. రాజకుమార్ (52 కేజీలు) కాంస్య పతకం సాధించి జిల్లా కీర్తిని చాటారు. ఈ ఘనవిజయం సాధించిన క్రీడాకారులను పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కుమార్, అధ్యక్షుడు రాజకుమార్, కోచ్‌లు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి సోమవారం ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదురోజులపాటు నిర్వహించే జనరల్ ఓరియంటల్ శిక్షణ తరగతులనుప్రారంభించారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు గ్రామాలలో నిర్వహించిన నిర్వహించే బాధ్యతలపై ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే వార్డు సభ్యులు వార్డును అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ట్రేనర్లు గ్రామసభలపై వివిధ నిధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సూపరింటెడ్ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ట్రేనర్స్ జలపతి, కళాజ్యోతి, బాబు, శ్రీనివాస్ తోపాటు అన్ని గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు

# మంథనిలో నేటి నుండి గరికపాటి ప్రవచనాలు

**అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు**

**మంథని ప్రభాతవార్త:** మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలు మంగళవారం నేటి నుండి మూడు రోజులపాటు మంథనిలో ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించనున్న గరికపాటి ప్రవచనాలకు ధర్మ ప్రచార సంస్థ నిర్వాహకులు అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటులో పూర్తి చేశారు. సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో గరికపాటి ప్రవచనాలు నిర్వహించే సభా ప్రాంగణం వద్ద మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్మెన్ ముస్కుల సహేందర్ రెడ్డి, అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో సభా ప్రాంగణంను సుందరంగా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ గరికపాటి నరసింహారావు చే నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రవచనాల కోసం వస్తున్న గరికపాటికి స్థానిక అంబేద్కర్ చౌరస్తానండి అయ్యప్ప దేవాలయం వరకు మహిళల కోలాటాల తో వేద పాఠశాల విద్యార్థులతో ఆయనకు స్వాగతం పలక టానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రవచనాలు ఆలకించటానికి పట్టణ ప్రాంతంలో ఉండే గాక ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# గరికపాటి ప్రవచనాలను సద్వినియోగం చేసుకోండి

**మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

ఈనెల 24 నుండి 26 వరకు మంథని అయ్యప్ప స్వామి దేవాలయంలో ధార్మిక ప్రచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గరికపాటి నరసింహారావు ప్రవచనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ కోరారు. పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనాలను మంథని ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా అందించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవాలయం పాలకమండలి సహకారంతో పట్టణ ప్రజల ఆశీస్సులతో తాము ఏర్పాటు చేశామని ఈ ప్రవచనాలను ప్రతి ఒక్కరు ఆలకించి తమ జీవితంలో అనువదించు కోవాలని ఆయన కోరారు. గరికపాటి ప్రవచనాల కోసం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు.

**గరికపాటి ప్రవచనా లకు ఏర్పాట్లు పూర్తి**

**నిర్వాహకులు మోహన్ శర్మ**

మంథని పట్టణంలో మొట్ట మొదటి సారిగా సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనాలను ధార్మిక ప్రచార సంస్థ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు అవధాని మోహన్ శర్మ తెలిపారు. మంథని పట్టణానికి విచ్చేస్తున్న గరికపాటి కి అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణ వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం తో పాటు మహిళల కోలాటాల తో మేళ తాళాల తో స్వాగతం పలకనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ అంశాల పైన గరికపాటి ప్రవచనాలు ఉంటాయని వీటిని ప్రతి ఒక్కరు తన జీవితానికి అనువదించు కోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగ పరుచుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## నిర్దిష్ట సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆర్ అండ్ బి శాఖ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో రామగుండం క్రీడాకారుల జోరు

సిపి అంబర్ కిషోర్ ఝా అభినందనలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: సైబరాబాద్‌లో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026లో అద్భుత ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, ప్రతిభ గల క్రీడాకారులకు శాఖ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ నుండి పాల్గొన్న 150 మందిలో 30 మంది క్రీడాకారులు మొత్తం 23 పతకాలు (7 బంగారం, 8 వెండి, 8 కాంస్య) సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రామగుండం కమిషనరేట్‌కు చెందిన 15 మందితో పాటు ములుగు, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల క్రీడాకారులు పతకాలు గెలుచుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పోలీస్ శాఖకు కీర్తి తీసుకురావాలని సిపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆరఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య సోమవారం ఏసిపి కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావులను మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి కార్యాలయానికి వచ్చిన మల్లయ్యకు ఏసిపి, సీఐ, ఎస్సైలు పూల బొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి ఆదర్శవంతమైన పాలన అందించాలని కోరారు. అనంతరం చైర్మన్ నూగిళ్ల మల్లయ్య మాట్లాడుతూ.. పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పోలీస్ అధికారులు తమ వంతు సూచనలు, సహకారం అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపాలిటీ మరియు పోలీస్ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా చర్చించారు.

## పసికందు మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి

బీసీ జేఏసీ డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామంలో అగ్రవర్ణాల అహంకారానికి రెండేళ్ల రజక పసికందు బలికావడం అత్యంత హేయమైన చర్య అని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై నిరసనగా సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టి, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ.. కేవలం వంద రూపాయల టికెట్ విషయంలో జరిగిన గొడవలో బీసీ కుటుంబంపై కులం పేరుతో దాడి చేసి, చిన్నారిని ప్రాణాలను బలిగొనడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు, వారిపైనే అక్రమ కేసులు పెట్టడం పక్షపాత వైఖరికి నిదర్శనమన్నారు. నిందితులపై హత్య కేసు నమోదు చేసి, హైకోర్టు జుడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బీసీ జేఏసీ నాయకులు నల్లవెల్లి శంకర్, కొండి సతీష్, అలువాల రాజేందర్, మహిళా అధ్యక్షురాలు సిరవైన స్వప్న, కొమరయ్య, రవి, సాగర్, రాహుల్, రవి, శ్రీను, శ్రావణ్, శ్రీనివాస్, ఆముదాల అరుణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## వార్డు సభ్యులు గ్రామ పాలనపై పట్టు సాధించాలి

ఎంపీడీవో శ్రీనివాస్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



వార్డు సభ్యులు గ్రామ పాలనపై పట్టు సాధించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల నూతన వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ తరగతులు సోమవారం బ్రాహ్మణపల్లి రైతు వేదికలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. మొత్తం 98 మంది వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పాలనలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల బాధ్యతలు, అధికారాలపై అవగాహన కల్పించారు. పారిశుద్ధ్యం, నిధుల వినియోగం, ఆడిట్, జనన మరణాల నమోదు, ఈఅప్లికేషన్ వంటి 24 కీలక అంశాలపై శిక్షణ అధికారులు సభ్యులకు వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎదురయ్యే పరిణామాలు, నాయకత్వ లక్షణాల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు, మండల సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌కు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలి

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న



**రామగిరి ప్రభాతవార్త** రామగుండం ఆర్ జి 3 శ్రీజ కాంట్రాక్ట్ వద్ద పనిచేస్తున్న ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలని అది వేతనం నుండి రికవరీ చేయడానికి నిలిపివేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్ జి త్రి సెక్యూరిటీ ఆఫీసర్ సాబ్రెద్దిన్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే రోజుకు టెండర్ ప్రకారం 71 మంది కార్మికులకు 110 మంది ఉన్నా కూడా గైరాజర్ పేరిట రికవరీ చేయటం జరుగుతున్నది కార్మికులకు సరైన రెస్టు అనుమతులు గైరహాజర్ అయినప్పుడు డ్యూటీకి వచ్చే వాళ్లకు అనుమతిచ్చే పద్ధతి అమలు చేయాలని అదే విధంగా సెక్యూరిటీ గార్డుకు 21 వేల వేతనం ఉందని ఈఎస్ఐ అమలు కాదని యాజమాన్యం చెప్పడం సరికాదని ఏ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికునికి ఇరవై ఒక వెయ్యి రాదని దానిపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అందరికీ ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని అదే విధంగా గత ఐదు సంవత్సరాలుగా ఈ యొక్క ప్రైవేట్ గార్డుల వేతనం నుండి రికవరీ చేయబడుతున్న సీఎం పిఎఫ్ లెక్కలు నేటికీ కార్మికులకు వివరాలతో ఇవ్వలేదని కాబట్టి వెంటనే ఈ యొక్క కార్మికుల సీఎం పిఎఫ్ వివరాలు ఆన్లైన్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రమేష్ ఎల్. వినోద్, కే .మధుకర్, జి. చంద్రశేఖర్, డి .కుమార్, పి. మల్లికార్జున్, ఏ. సంజీవ్, కె. రాకేష్, అరవింద్ ,సాగర్, రాకేష్, జీ .రవి తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి సహాయంతో తుమ్మ చెట్లు తొలగింపు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల చీమల చెరువు చిన్న వాగు మోరి కి ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి, చెత్తాచెదారంతో నీరు పోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సోమవారం జెసిబి సాయంతో చిత్తాచెదారం, తుమ్మ చెట్లను తొలగించి కాలువ పూడిక తీయడంతో కాలువ నీరు సజావుగా వెళ్లేలా చేసిన సర్పంచ్ కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను ఎంపిఓ సమ్మిరెడ్డి, పిఆర్ ఏఈ వరలక్ష్మి, కార్యదర్శి శ్రీధర్ సందర్శించారు.

## రామేశ్వర క్షేత్రంలో మాజీమంత్రి రాజేశం గౌడ్ కుటుంబం ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం రామేశ్వరంలో సోమవారం రోజున మాజీమంత్రి రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా ఆయన భార్య శ్యామల దేవి,సోదరి సంధ్యా రాణి,యెల్లయ్యగౌడ్ లతో కలిసి శ్రీ రామనాథస్వామిని దర్శించుకున్నారు.అనంతరం వారు సముద్ర తీరంలోని పవిత్ర ప్రాంతమైన ధనుష్కోడిని సందర్శించి త్రేతాయుగంలో రావణ సంహారం కోసం శ్రీలంకకు వెళ్లే క్రమంలో,శ్రీరాముడు హనుమంతుడు, సుగ్రీవుడు వానర సైన్యంతో కలిసి రామసేతు!!వారధిని నిర్మించిన వైనాన్ని వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు శ్రీరాముడు స్వయంగా నిలబడి సేతువు నిర్మాణాన్ని నిర్దేశించిన ఈ పవిత్ర స్థలాన్ని దర్శించడం తమకు ఎంతో శక్తిని,ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందని రాజేశం గౌడ్ తెలిపారు.భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ ధనుష్కోడి తీరంలో రామలింగేశ్వరుని తలుచుకుంటూ వారు పవిత్ర స్నానాలు ఆచరించారు.ధర్మ రక్షణ కోసం శ్రీరాముడు చూపిన ధైర్యం,భక్తి నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# గ్రామాభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావడం అభినందనీయం

ఏఎస్పీ రిత్విక్ సాయి

**చందుర్తి ప్రభాతవార్త** గ్రామ అభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావడం



అభినందనీయమని, గ్రామాభివృద్ధికి విశేషంగా సేవలందిస్తున్న ఎన్నారైల కృషి గొప్పదని వేములవాడ ఏఎస్పీ రిత్విక్ సాయి అన్నారు.సోమవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో దుబాయ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో వైకుంఠ రథాన్ని, గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యవర్గానికి అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్య, ఉపాధి,ఉద్యోగ అవకాశాలలో తో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మల్యాల దుబాయ్ గ్రూపు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. చివరి మజిలీకి రూ,,3లక్షల తో వైకుంఠ రథాన్ని గ్రామస్తుల కోసం అందుబాటులోకి తీసుకురావడం తోపాటు గ్రామ అభివృద్ధిలో రూ,,15 లక్షల రూపాయలు సమకూర్చిన దుబాయ్ గ్రూప్ సభ్యులు, గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి

**చందుర్తి ప్రభాతవార్త:**

అన్నదాతలను మోసం చేస్తూ ,అదనపు దోపిడీ కి పాల్పడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లింగంపేట మాజీ ఎంపీటీసీ రమేష్ రావు అన్నారు.సోమవారం రాజన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వాణిలో ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని తీరు పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాపు యజమాని ఎరువులను అధిక ధరలకు విక్రయించడమే గాక,లింకుల పేర్లతో రైతుల వద్ద అదనపు దోపిడీకి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు షాప్ నిర్వాహకుడి తో పాటు మండల పరిధిలోని ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## వార్డు సభ్యులు గ్రామ వికాసానికి పునాదులు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 23 ప్రభాత వార్త**



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 5 రోజులు నిర్వహించే ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు వార్డు సభ్యులకు వారి విధులు, బాధ్యతలు మరియు ప్రజలకు అందించాల్సి న సేవలపై దిశానిర్దేశం చేశారు. వార్డు సభ్యులు కేవలం పేరుకే పరిమితం కాకుండా, తమ వార్డు పరిధిలోని డ్రైనేజీ, వీధి దీపాలు, మరియు తాగునీటి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని అధికారులు సూచించారు. ప్రతి వార్డు సభ్యుడు గ్రామసభల్లో చురుగ్గా పాల్గొని, తమ వార్డు అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపుపై గళమెత్తాలని కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం వార్డు సభ్యుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. స్వచ్ఛ భారత్లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి వార్డు సభ్యులు ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొన్న ఎంపీడీవో వెంకట రమణ మాట్లాడుతూ, వార్డు సభ్యులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలి. గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీలో మీ పాత్ర అత్యంత కీలకం అని, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఎం.పీ.ఓ భావన టిఓటిలుగా కార్యదర్శులు రామారావు,శ్రీనివాస్, పద్మనాభ స్వామి, నరసయ్య, విజేందర్ నూతనంగా ఎన్నికైన 9 గ్రామంల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ సిటి ఫిబ్రవరి23 ప్రభాతవార్త**

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని దేశాయి నేటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల నజీకేత్ పురం లో నమోదైన డెంగ్యూ బాధితుడి ఇంటిని వరంగల్ జిల్లా మలేరియా అధికారి కె రజిని,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.డెంగ్యూ వ్యాధి కల్గిన బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇంటి పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ వ్యాధి పట్ల పలు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు.జిల్లా మలేరియా అధికారి కే రజిని మాట్లాడుతూ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు పర్యావేక్షన కోనసాగిస్తున్నమన్నారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూడాలని,దోమలు పుట్టకుండా, మనుషులను కుట్టకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందిచే చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ పరిశీలించి తగు సూచనలు చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి,జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు.జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా స్వీయ రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు సదానందం, విజయేంద్ర కుమార్,మున్సిపల్ హెల్త్ సూపర్వైజర్ మధుకర్, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

# దారికి అడ్డుగా ఆలయం ప్రహరి గోడ

**వరంగల్ సిటి ఫిబ్రవరి23 ప్రభాతవార్త**

వరంగల్ నగరం లోని కొత్త వాడ మహంకాళి ఆలయం చుట్టు ఇటీవల నిర్మించిన నూతన ప్రహరీ గోడ మా ఇంటి ముందు అడ్డుగా ఉందని బాధితులు హైకోర్టు ను ఆశ్రయించారు. దేవాలయం ప్రహరి గోడ నిర్మాణం చేయడం వలన ఇంటికి దారి లేకుండా పోయిందని,వారి జీవనోపాధి పై తలెత్తిన సమస్యలను, జరుగుతున్న నష్టాలను హైకోర్టు ముందుంచ్చారు.దానితో ప్రహరి గోడ సమస్యలు విన్న తరువాత వారి దారికి అడ్డుగా ఉన్న ప్రహరి గోడ ను తొలగించాలని మునిసిపల్ అధికారులను హైకోర్టు ఆదేశించడం జరిగిందని విలేకరుల సమావేశంలో తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా గుడిలోని కాకుండా గుడి చుట్టూ ఇటీవల నిర్మించిన ప్రహరీ గోడను మాత్రమే తీసివేయాలని ఇంటి యజమానులు కోదాడ శ్రీనివాస్ దంపతులు కోరుతున్నారు.మా తాతల కాలం నాటి ఆస్తులకు సంబంధించిన ఇంటి ముందు ఈ ఆలయం గోడ నిర్మాణం చేపట్టడం తో మాకు జీవనోపాధి లేకుండా పోయిందని భాదితులు మొరపెట్టుకున్నారు. అంతేకాని ఇందులో ఏలాంటి ఉద్దేశం లేదని వాపోయారు.కొందరుకావాలనే పనికట్టుకుని ప్రచారం చేస్తున్నారని,గుడి ప్రహరీ గోడ పై స్టే తీసుకువస్తే గుడిని కూల్చివేస్తున్నారని రాజకీయం చేసి అసత్య ప్రచారం చేశారని ఆరోపణ చేశారు.మాకు దేవాలయం పైన ఏలాంటి చెడు ఉద్దేశం లేదని మేము కూడా ఒక హిందువులము అనే విషయాన్ని గుర్తు చేశారు. మా కుటుంబాలు మాకు ఊహా తెలిసిన నాటి నుండి ఈ దేవున్నే ప్రార్థిస్తున్నాము.అలాంటి ఈ దేవాలయం పైన మంచి సదుద్దేశంతో ఉన్న మమ్మల్ని,మా కుటుంబాన్ని కావాలనే ఇటీవల ప్రహరీ గోడ విషయం లో ఇబ్బందులకు గురి చేశారని బాధితులు తెలిపారు. మహంకాళీ దేవాలయం లో పూజలు నిర్వహించే అయ్యగారు సైతం మాపై వ్యక్తిగతంగా ఏదో మనసులో పెట్టుకొని కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపణ చేశారు.హైకోర్టు ఆదేశాల మేరకు మా ఇంటికి దారి లేకుండా ఉన్నటువంటి ప్రహరి గోడను మాత్రమే అధికారులు స్పందించి తక్షనం తొలగించాలని భాదిత కుటుంబం వేడుకున్నారు.

# ఆర్ట్స్ కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఏ, బి.కాం, బి.ఎస్సి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొత్తం 1,550మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు. అందులో 1,445మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. వీరిలో 482మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 33.35శాతంగా నమోదైనట్లు స్పష్టం చేశారు. ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. మార్చి 9వ తేదీ వరకు 275ఫీజు చెల్లించి సంబంధిత విభాగంలో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ పరీక్షలు విభాగం అధికారి సుధీర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 23 ప్రభాత వార్త**



ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వర్ధన్నపేట పోలీసులు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని ప్రయాణికులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. అపరిచితులకు వీగిశిలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని ఎస్.ఐ మెరుగు రాజు సూచించారు. జాతీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరియు అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ.ఎస్.ఐ రమాదేవి, కానిస్టేబుల్స్ రాజేష్, సానియా తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ ఆలయంలో చండీ హోమం

**కనుల పండుగలా మార్కండేయ ద్వితీయ వార్షికోత్సవం**

**అద్వితీయంగా శివపార్వతుల శాంతి కళ్యాణం**

**మహా అన్నదానం**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్థానిక ప్రజలు**

**వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. సోమవారం ఉదయం 34 వ డివిజన్ శివనగర్ శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని గణపతి పూజ పుణ్యాహవచనం రక్షాబంధనం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి భక్తులు దేవాలయాన్ని సందర్శించుకుని శివ భక్త మార్కండేయకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవాలయంలోని శ్రీ శివ పార్వత సమేత భక్త మార్కండేయ గణపతి సుబ్రహ్మణ్యస్వామి అభయాంజనేయ నవగ్రహ సహిత దేవాలయంలోని దేవత మూర్తులకు విశేష పూజలు అభిషేకాలు అనంతరం చండీ హోమం నిర్వహించారు. భారీగా భక్తులు చండీ హోమంలో పాల్గొని అమ్మవారి కటాక్ష వీక్షణాలకు పాత్రులయ్యారు. మార్కండేయ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడో రోజు దేవత హవనము పూర్ణాహుతి శివపార్వతుల శాంతి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ భవన నిర్మాణ సమితి కన్వీనర్ వడ్నాల సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం, భవన నిర్మాణ సమితి కార్యవర్గ సభ్యులు, పాశికంటి రవికుమార్, ఊరుగొండ సారంగపాణి, పాశికంటి రాజేశ్వరరావు, రాపెల్లి చంద్రమోళి, తౌటం మధు, శామంతుల బిక్షపతి, పూజారులు, కార్యవర్గ సభ్యులు, కార్యాలయం సిబ్బంది కస్తూరి శ్రీనివాస్, భాస్కర్, శ్యామ్, డివిజన్ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# 20 రోజుల్లో 364 కేసులు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

### అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్‌డ్రైవింగ్ లైసెన్సుల స్వాధీనం..

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష ్యంగా ప్రతి రోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన తనిఖీల్లో డీఎస్పీ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 20 రోజులలో సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 364 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకొని రద్దు కోసం సంబంధిత రవాణా శాఖ అధికారులకు పంపిస్తున్నామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీకాంత్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని దాచారం గ్రామానికి చెందిన జక్కుల నవీన్ ప్రమాదవశాత్తు గత కొద్ది నెలల క్రితం మరణించగ,అదే గ్రామానికి చెందిన వాడే భాస్కర్ రెడ్డి మృతిని కుటుంబానికి బాసటగా నిలిచారు.జక్కుల నవీన్ పిల్లల పేరిట సంవత్సరానికి10 వేల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలకు 50 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో జమ చేస్తానని తెలిపారు.సోమవారం 10 వేల రూపాయల పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి అట్టి రసీదును జక్కుల నవీన్ భార్య జక్కుల శ్రీవాణికి అందజేశారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు,ఉపసర్పంచ్ అనిత విక్రం,వార్డు సభ్యులు బర్ల రమేష్,గజ్జల దేవరాజ్,భాస్కర్ రెడ్డి, పొన్నం రమేష్,జక్కుల రజిత,కట్కూరి ప్రభాకర్,గజ్జల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లె, గొల్లపల్లిలో ఆరోగ్య లక్ష్మి కమిటీల ఏర్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వెంకట్రావు పల్లె, గొల్లపల్లె గ్రామ అంగన్ వాడి కేంద్రాల పరిధిలో సోమవారం ఆరోగ్య లక్ష్మి ్మ కమిటీలు ఏర్పాటు చేశారు.చైర్మెన్ లుగా సర్పంచులు చల్ల నవీన్ రెడ్డి,రడం లక్ష్మీ ్మ ఎన్నికయ్యారు.అంతే కాకుండా 11మంది సభ్యులతో పూర్తి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలోఏ ఎన్ ఎం దేవకీ,అంగన్వాడి టీచర్లు చల్ల వాణి, మీసాల సుగుణ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక,సతీష్,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: పట్టణంలోని తారకరామ నగర్ కాలనీలో సోమవారం ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కడవేరు కనకవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మూఢ నమ్మకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త




:మూఢ నమ్మకాలపై గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ లు సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరవ రోజులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు ప్రజలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపిస్తుందో సవివరంగా వివరిస్తూ సమాజంలో మూఢ నమ్మకాలు లేకుండా మీ వంతు బాధ్యతగా కృషి చేయాలని వవరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటరీల సాంస్కృతిక ఆటపాటలు పలువురుని అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్షి ్మ, గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు ధర్మపురి లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల ముందస్తు అరెస్ట్



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

డిమాండ్ల సాధన కోసం ఆశా కార్యకర్తలు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళకుండా స్థానిక పోలీసులు ఆశా కార్యకర్తలను సోమవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు.స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు శాంత మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడమని, డిమాండ్ల సాధన కోసం అహర్నిశలు పోరాటం చేస్తామని తెలిపారు.ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చాలని ఆశాలు డిమాండ్ చేశారు.

## దొంగతనం కేసులో ఆరుగురు రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామంలో దొంగతనం కేసులో ఆరుగురిని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఎంఆర్ కెఆర్ కంపెనీకి సంబంధించిన ఇనుప పైపులు, డోర్స్ దొంగతనం కేసులో గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి గ్రామాలు చెందిన కార్తీక్ రెడ్డి, మాధవ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పంగ బాలకృష్ణ, సయ్యద్ అల్తాఫ్, మనోహర్ రెడ్డి ల నుండి దొంగిలించిన వస్తువుల నుండి ఒక లక్ష రూపాయలు రికవరీ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## ఆశా వర్కర్ల అరెస్టు

ముస్తాబాద్ ప్రభాత వార్త.



..ఆశా వర్కర్ ల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరబాద్ కోఠి కమిషనరేట్ ధర్నా కార్యక్రమానికి వెళుతున్న ఆశావర్కర్ లను సోమవారం ఉదయం పోలీసులు అరెస్టు చేయడం చాలా అన్యాయమని ముస్తాబాద్ లోని ఆశవర్కర్ లు చాలా ఆగ్రహానికి గురయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ మండలములో 42 మంది ఆశా వర్కర్లు ఉండగా వారిలో 18 మందికి మాత్రమే జీతాలు వేయగా,మిగతా వారికి జీతాలు రాలేవు,మొత్తం 2 నెలల జీతాలు పెండింగులో ఉన్నాయి.ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాగే పెండింగులో పెడతారని అన్నారు.ఇలానే కొనసాగితే రాష్ట్రములో అన్ని జిల్లాల కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## దొంగతనం కేసులో ఆరుగురు రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామంలో దొంగతనం కేసులో ఆరుగురిని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఎంఆర్ కెఆర్ కంపెనీకి సంబంధించిన ఇనుప పైపులు, డోర్స్ దొంగతనం కేసులో గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి గ్రామాలు చెందిన కార్తీక్ రెడ్డి, మాధవ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పంగ బాలకృష్ణ, సయ్యద్ అల్తాఫ్, మనోహర్ రెడ్డి ల నుండి దొంగిలించిన వస్తువుల నుండి ఒక లక్ష రూపాయలు రికవరీ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## ముస్తాబాద్ కు లైసెన్స్ డు సర్వేయర్

ముస్తాబాద్ ప్రభాత వార్త..

.ముస్తాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయానికి మంగళవారం నుండి లైసెన్స్ డు సర్వేయర్ అందుబాటులోకి రానున్నాడు.ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆధ్వర్యములో సోమవారం 25 మంది లైసెన్స్ డు సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.

## శిశువు మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

.తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లాలో రజకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ, శిశువు మృతికి కారణమైనటువంటి వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షి ంచాలని రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దాడి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల మీద జరిగినటువంటి దాడిగా భావిస్తున్నామని, ఇకముందు ఎలాంటి దాడులు జరిగిన సహించబమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక మండల అధ్యక్షులు పులిమామిడి సోమన్న, ఉపాధ్యక్షులు ఓడ పెల్లి సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి పులిమామిడి వెంకన్న, కోశాధికారి పోరెల్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులు నరసయ్య, పోరెళ్ల లక్ష ్మయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి పులిమామిడి బిక్షం, మున్సిపాలిటీ రజక సంఘం గౌరవ అధ్యక్షులు పులిమామిడి మల్లయ్య,మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు అమలగంటి వెంకటేష్, రజక సంగం నాయకులు పులిమామిడి నరేష్,మండల నాయకులు జల్లయ్య, అనంతరం అధ్యక్షులు అంజయ్య,సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, పూసల సంఘం రాష్ట్ర నాయకులు చేను శ్రీను, బీసీ సంఘం నాయకులు సుంకరి కిరణ్, మైనార్టీ నాయకులు ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.